# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

21.11.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 147 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.






9119949944

7897222788 - 7897222789


# కేటీఆర్‌కు బిగ్‌షాక్

## ఫార్ములా-కారు రేసు కేసు విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్



- అనుమతిస్తూ జిష్ణుదేవ్ ఉత్తర్వులు
- ఫార్ములా ఈ-కార్ రేసులో కీలక పరిణామం
- త్వరలో చార్జ్‌షీట్ దాఖలు చేయనున్న ఏసీబీ
- రూ.55కోట్ల బదిలీ వ్యవహారమే కీలకం

**హైదరాబాద్, నవంబర్ 20:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్‌షాక్ తగిలింది. ఈ ఫార్ములా-కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది.

మిగతా 3 లో

## సీఎం ఏం చేస్తారో చెప్పాలి



- కేటీఆర్ విచారణకు గర్నవర్ ఆమోదం స్వాగతించాల్సిన విషయం
- బండి సంజయ్

03




## గవర్నర్లు, రాష్ట్రపతికి

# గడువు పెట్టలేం

## గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం

సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు

రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నల (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్)పై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది.

**న్యూఢిల్లీ, నవంబర్ 20:** గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు

మిగతా 2 లో



## బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం

- 27మంది మంత్రులు కూడా..
- హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

04




## భార్యాపిల్లల హత్య కేసు

### నిందితుడికి ఉరిశిక్ష

- వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

02

## ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

- శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఏ

04



## ఫిరాయింపు ఎమ్మెల్యేపై

# విచారణ

- పోచారం, అరికెపూడితో ముగింపు
- దానం, కడియంకు నోటీసులు

02



సుప్రీం మరో 4 వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీని విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయగా, దానం నాగేందర్, కడియం శ్రీహరికు స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు.

## సీబీఐ కోర్టుకు జగన్



- వ్యక్తిగత హాజరుతో పూర్తయిన లాంఛనం
- జగన్ రాకతో అభిమానుల హల్‌చల్

02

## దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

- కేంద్రమంత్రికి సీఎం రేవంత్ సూచన
- పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి

02





## డీజీ, మల్లా రాజిరెడ్డి మావద్ద లేరు

- హైకోర్టుకు తెలిపిన పోలీసులు

02

## 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

- బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు
- మరో కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన బండి

02

# అమెరికాతో ఆయుధ ఒప్పందం

అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం



భారత్-అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అంద నుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది.

04

## అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ శిల

04



అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా గుర్తింపు

రోవర్ పంపిన చిత్రాలపై మరిన్ని పరిశోధనలు

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మావద్ద లేరు

## హైకోర్టుకు తెలిపిన పోలీసులు

**అమరావతి, నవంబర్ 20:** మావోయిస్టు నాయకులు దేవజీ, మల్లా రాజిరెడ్డి కోర్టులో హాజరు పర్చాల్సిందిగా కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో పిటిషనర్లు చేసిన అభ్యర్థనపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణలో భాగంగా, దేవజీ, మల్లా రాజిరెడ్డి తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నాయి. అలాగే, అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట నియమిత విధానంలోనే హాజరుపర్చినట్లు కూడా పోలీసులు వివరణ ఇచ్చారు. అయితే, మావోయిస్టు నేతలు తమ అదుపులో ఉన్నారని పోలీసులు ముందుగా ప్రెస్ స్టేట్మెంట్ రిలీజ్ చేశారని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన పిటిషనర్ తరపు న్యాయవాది, ఆ ప్రెస్ స్టేట్మెంట్‌ను కోర్టు ముందు సమర్పిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, మావోయిస్టులు పోలీసుల ఆధీనంలోనే ఉన్నారని నిరూపించే ఆధారాలను సమర్పించాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# భార్యాపిల్లల హత్య కేసు

## నిందితుడికి ఉరిశిక్ష ఖరారు • వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు




**వికారాబాద్, నవంబర్ 20:** భార్య, పిల్లల్ని దారుణంగా హత్య చేసిన కేసులో వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి ఉరిశిక్ష ఖరారు చేసింది. వికారాబాద్ జిల్లాలో 2019లో ప్రవీణ్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లల్ని చంపేశాడు. అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించాడు. అయితే, ఈ కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జిల్లా కోర్టు అతడికి ఉరిశిక్ష విధించింది. ఈ మేరకు కేసును విచారించిన వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. భార్య, పిల్లలను చంపిన కేసులో నిందితుడికి కోర్టు ఉరి శిక్ష ఖరారు చేసింది. 2019లో భార్య, ఇద్దరు పిల్లలను ప్రవీణ్ అనే వ్యక్తి చంపాడు. భార్య, పిల్లల హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించాడు. ప్రవీణెళి భార్య, పిల్లలను చంపాడని రుజువు కావడంతో కోర్టు ఉరిశిక్ష విధించింది. పోలీసుల సమాచారం ప్రకారం.. ప్రవీణ్ కుమార్(32) వృత్తిరీత్యా ప్రయివేటు ఉద్యోగి. వికారాబాద్‌లో భార్యాపిల్లలతో కలిసి నివాసం ఉండేవాడు. భార్య చాందినీకి వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో ఆమెను ఇనుపరాడ్‌తో కొట్టి చంపాడు. ఐదేండ్ల కుమార్తె ఇన్జిల్‌ను, తొమ్మిదేళ్ల కుమారుడు అయాన్ కూడా హతమార్చాడు. అయితే చాందిని ప్రవీణ్‌కు రెండో భార్య. కాగా కుమారుడు అయాన్ చాందినికి మొదటి భర్త సంతానం. ఇన్జిల్ మాత్రం ప్రవీణ్ కూతురే. ఇక భార్య చాందిని మొబైల్‌లో సందేశాలు చూసి ప్రవీణ్ తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యాడు. తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవపడేవాడని దర్యాప్తులో బయటపడింది. ఈ క్రమంలోనే భార్యాపిల్లలను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే వారిని హత్య చేసిన అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పటికీ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అనంతరం అతన్ని రిమాండ్‌కు తరలించారు. నేరం తీవ్రత, ఆధారాలను పరిశీలించిన వికారాబాద్ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది

# 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

## బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు

## మరో కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన బండి



**హైదరాబాద్, నవంబర్ 20:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం నాడు హైకోర్టు కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే బండి సంజయ్ గురువారం నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో విచారణ కోసం కోర్టు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ పని చేసిన విషయం తెలిసిందే.ఆ సమయంలో నల్గొండలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల లో బండి సంజయ్ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నేతలు రాళ్ల దాడి చేశారు. నాటి ఘటనల్లో బండి సంజయ్‌పై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగానే కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. అయితే, విచారణ అనంతరం జనవరి 7వ తేదీకి ఈ కేసును న్యాయమూర్తి వాయిదా వేశారు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

మొదటి పేజీ తరువాయి



విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వం లోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కార ణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కా దని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు. శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# సీబీఐ కోర్టుకు జగన్

## వ్యక్తిగత హాజరు తో పూర్తయిన లాంఛనం

## జగన్ రాకతో అభిమానుల హల్‌చల్

**హైదరాబాద్, నవంబర్ 20:** అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు సీబీఐ



కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

# దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

- కేంద్రమంత్రికి సీఎం రేవంత్ సూచన
- పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్, నవంబర్ 20:** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని సీఎంఅన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

## పోచారం, అరికెపూడితో ముగింపు • దానం, కడియంకు నోటీసులు

**హైదరాబాద్, నవంబర్ 20:** సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేటు పడితే ఆరు సంవత్సరాల పాటు పోటీ చేయడానికి నో ఛాన్స్. ఈ క్రమంలో రాజీనామా చేసేందుకు దానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాజీనామా చేస్తే తన పరిస్థితి ఏంటని పార్టీ పెద్దలతో దానం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

# సీఎంతో ఏఐ సీఈవో భేటీ



**హైదరాబాద్, నవంబర్20:** జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డితో అనలాగ్ ఏఐ ఫౌండర్,సీఈవో అలెక్స్ భేటీ అయ్యారు. డిసెంబర్ 8, 9న జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని అలెక్స్ కిప్‌మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణ రైజింగ్ విధానం కింద పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అలెక్స్ బృందానికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. తెలంగాణ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులతో పాటు 'ఫిజికల్ ఇంటెలిజెన్స్' వ్యవస్థలను అనుసంధాన విధానాలపై వారు చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి అభ్యర్థన మేరకు హైదరాబాద్ నగరానికి ట్రాఫిక్ రద్దీ, వరదలు, వాతావరణ మార్పు అంచనా వంటి సమస్యలను అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి పరిష్కరించడంలో అనలాగ్ అలెక్స్ బృందం ఆసక్తిని వ్యక్తం చేసిందని సమాచారం.

# నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

## రేపు తిరిగి పుట్టపర్తికి ముర్ము ప్రయాణం

**హైదరాబాద్,నవంబర్ 20 :** తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం మధ్యాహ్నం బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఆమె రాజ్ భవన్‌కు వెళ్తారు. మధ్యాహ్నం భోజనం చేసి.. రాజ్ భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. 3:50గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకుంటారు. సాయంత్రం 4గంటలకు రాష్ట్రపతి నిలయం వేదికగా నిర్వహించే భారతీయ కళా మహోత్సవాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం 6:15 గంటలకు ఆమె తిరిగి రాజ్ భవన్‌కు చేరుకుంటారు. తెలంగాణ రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ముర్ము బస చేయనున్నారు. శనివారం ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తికి బయలుదేరి వెళ్తారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 21 నవంబర్ 2025 కరీంనగర్


# కేటీఆర్‌కు బిగ్ షాక్

## ఫార్ములా-కారు రేసు కేసు విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్

- అనుమతిస్తూ జిష్టుదేవ్ ఉత్తర్వులు
- ఫార్ములా ఈ-కార్‌రేసులో కీలక పరిణామం
- త్వరలో చార్జ్‌షీట్ దాఖలు చేయనున్న ఏసీబీ
- రూ.55కోట్ల బదిలీ వ్యవహారమే కీలకం




**హైదరాబాద్, నవంబర్ 20:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్‌షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ–1గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ–2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ–2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ–కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ–కారు కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా–ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా–ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం పురపాలక శాఖ తరఫున హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ భరించింది.

## కేటీఆర్‌పై అక్రమ కేసులు రేవంత్ లక్ష్యం

### రాజకీయ కక్షసాధింపునకు పరాకాష్ట
### బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ



**హైదరాబాద్, నవంబర్ 20:** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికమన్నారు. కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సీఎం రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారు. కేటీఆర్‌కు అండగా ఉంటాం అని హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ది పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్‌రెడ్డి. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం.' అని ట్వీట్ చేశారు.

## దేవుళ్ల పేరుతో సినిమాలు తీస్తావ్

### నమ్మకం లేదంటావా రాజమౌళి
### మండిపడ్డ ఎమ్మెల్యే రాజాసింగ్



**హైదరాబాద్,నవంబర్ 20:** రాజమౌళి ప్రతి సినిమాను హిందూ సమాజం బహిష్కరించాలని ఎమ్మెల్యే రాజాసింగ్ పిలుపునిచ్చారు. ఇటీవల ఓ ఈవెంట్‌లో భాగంగా రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజాసింగ్ స్పందించారు. ప్రస్తుతం డైరెక్టర్ రాజమౌళికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోందన్నారు.. తన అమ్మానాన్నలకు హనుమంతుడిపై విశ్వాసం ఉంది కానీ.. తనకు లేదని రాజమౌళి అన్న మాటలను రాజాసింగ్ గుర్తు చేశారు. నీకు విశ్వాసం లేదు కానీ.. అదే ధర్మం, దేవుళ్లపై సినిమాలు చేసి.. కోట్లల్లో సంపాధించుకున్నావు కదా..? అని ప్రశ్నించారు. అసలు నీ ప్లాన్ ఏంది..? ఇప్పుడు వారణాసి పేరుతో మహేష్‌బాబును పెట్టి మరో సినిమా తీస్తున్నావ్.. ఈ మూవీ ప్రమోషన్‌లో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశావా? అని నిలదీశారు. లేదా నువ్వు నిజంగానే నాస్తికుడివా..? ఓ సారి డిక్లేర్ చేయ్యాలని డిమాండ్ చేశారు. అసలు నీ తప్పేం లేదు.. అసలు తప్పు హిందులదే అన్నారు. నీలాంటి నీచ్చపు డైరెక్టర్లను హిందువులు కనుగొనలేక పోతున్నారన్నారు. ధర్మం పట్ల, హిందూ దేవుళ్ల పట్ల నమ్మకం లేని రాజమౌళి సినిమాలు హిందువులు ఎందుకు చూడాలని రాజాసింగ్ నిలదీశారు. 'బాహుబలి సినిమా తీశావు.. ప్రభాస్‌తో శివలింగాన్ని ఎత్తించావు.. కోట్ల రూపాయలు సంపాధించుకున్నావు.. మళ్లీ మా హిందు దేవుళ్లపై నమ్మకం లేదని చెబుతున్నావు. రాజమౌళికి ఇది కొత్తేం కాదు.. భగవాన్ శ్రీకృష్ణుడికి చెందిన 16 వేల మంది దాసులను, లవర్స్ అంటూ హేళన చేశాడు. నాకు రాముడిపైన ఇష్టం లేదు.. రాముడి స్టోరీ బోరింగ్ స్టోరీ అని గతంలో ట్వీట్ చేశాడు. ఇప్పుడు హనుమంతుడిపైన కామెంట్స్ చేశాడు.. హిందువులకు ఓ సూచన.. ఇలాంటి డైరెక్టర్లపై కంప్లేంట్ ఇవ్వండి. ఇలాంటి వ్యక్తులను జైల్లో వేస్తేనే హిందూ దేవుళ్లపై కామెంట్స్ చేస్తే ఏం జరుగుతుందో తెలుస్తుంది. ఇలాంటి పనికిరాని డైరెక్టర్ సినిమాలు చూడొద్దు.. మనం ఇలాంటి వ్యక్తులు తీసిన సినిమాలు చూస్తాం.. వాళ్లు వందలు వేల రూపాయలు సంపాధించుకుంటారు. ఇలా నాస్తికత్వం పేరుతో మన దేవుళ్లపై కామెంట్స్ చేస్తారు.. అందుకే ఈ డైరెక్టర్ సినిమాలు బ్యాన్ చేద్దాం..' అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు.

## వారణాసి టైటిల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మాధవీలత



**హైదరాబాద్, నవంబర్ 20:** దర్శకుడు రాజమౌళి దేవుణ్ణి అడ్డంగా పెట్టుకొని డబ్బులు సంపాదిస్తున్నారని బీజేపీ నాయకురాలు మాధవి లత పేర్కొన్నారు. తాజాగా వారణాసి టైటిల్ రిలీజ్ సందర్భంగా రాజమౌళి చేసిన కామెంట్లపై మాట్లాడుతూ... నమ్మకాన్ని వ్యాపారంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. హిందువులు తేరగా దొరుకుతున్నారా? రాముడికి ఒకే పెళ్లాం ఉంది అంటున్న రాజమౌళికి ఎంతమంది పెళ్లాలు ఉన్నారని ప్రశ్నించారు. కర్మ ఫలితం అనుభవించాడు కాబట్టే ఆంజనేయుడు లేడని అన్నాడు. సినిమా చూసే మా వాళ్లకు బుద్ధి ఉండాలని హిందువులను ఉద్దేశించి అన్నారు. వందల కోట్లు సంపాదించిన నీవు.. బాహుబలి సినిమాకి పనిచేసిన వారికి ఏమైనా ఇచ్చావా? అని నిలదీశారు. రాజమౌళి భక్తిని తీసుకురాలేదు? దాన్ని వాడుకుంటున్నారన్నారు. భక్తే లేదు అనే వాడి దగ్గరికి మనం వెళ్తామా? నీవు ఏమి దైవ సేవ చేశావ్.. నా దేవుళ్ళను ఒవైసీ బ్రదర్స్ అవమానించారని నేను రాజకీయాల్లోకి వచ్చాను.. నా దేవుళ్ళ పైకి ఎవరు వచ్చిన ఊరుకోను.. రాజమౌళితో సమాధానం భగవంతుడు ఇప్పిస్తారు.. రాముడి మీద అసహ్యంగా మాట్లాడారు.. ఆయనకు క్షమాపణకు కూడా అర్హత లేదు.. తగిన గుణపాఠం చెప్పాలి..' అని రాజమౌళిపై ఫైర్ అయ్యారు.

## ఆపరేషన్ సంభవ్ సక్సెస్

### ఇది ఇకముందూ కొనసాగుతుంది
### రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన
### స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డీజీపీ

**రంపచోడవరం, నవంబర్ 20:** ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్‌కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఏకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా, కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.





## సీఎం ఏం చేస్తారో చెప్పాలి

### కేటీఆర్ విచారణకు గర్నవర్ ఆమోదం స్వాగతించాల్సిన విషయం
### కాంగ్రెస్, బీఆర్ఎస్‌మధ్య లోపాయికారి ఒప్పందం
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, నవంబర్20 :** ఫార్ములా ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ విచారణకు గవర్నర్ అనుమతించినందునా ..ఈ కేసులో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఏం చేస్తారో ఇప్పుడు చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ విచారణకు గవర్నర్ ఆమోదం రావొద్దని రేవంత్ రెడ్డి కోరుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాలన నడుస్తుందన్నారు. కేసీఆర్ ను జైలుకు పంపకుండా రేవంత్ రెడ్డి కేంద్రం మీద నెపం వేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఆస్తులు జప్తు చేసి జైలుకు పంపుతామని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. వారు మాత్రం పదవులు పొందుతూ.. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ రూ.కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. హనుమంతుడిపై సినీ దర్శకుడు రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా స్పందించారు. దేవుడు కరుణించి.. రాజమౌళి దేవుడిని నమ్మే విధంగా మార్చాలని కోరుకుంటున్నానని సంజయ్ అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో జక్కన్న నిండు నూరేళ్ళు బ్రతికి.. మంచిగా సక్సెస్ అవ్వాలని కోరుతున్నానని వ్యాఖ్యానించారు.

## కేటీఆర్, గోరటిపై కేసు కొట్టివేత

**హైదరాబాద్, నవంబర్ 20:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నకు తెలంగాణ హైకోర్టులో ఊరట దొరికింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో వారిద్దరిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన కేసులో ఊరట లభించింది. 2023 ఎన్నికల సమయంలో తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద ఇంటర్వ్యూలు చేశారని కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోడ్ ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారనీ పోలీసులు కేసు పెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ప్రభుత్వ పథకాలపై గోరెటి వెంకన్నను కేటీఆర్ ఇంటర్వ్యూ చేశారని విచారణ సందర్భంగా పోలీసుల తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చే విధంగా ఆ ఇంటర్వ్యూ ఉందని తెలిపారు. అయితే, రాజకీయ లబ్ది కోసమే కేసు నమోదు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్, గోరెటి వెంకన్నపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

## ఆయుధ వ్యాపారీ సంజయ్ భండారీ కేసు

### కాంగ్రెస్ రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జిషీట్



**న్యూఢిల్లీ,నవంబర్ 20:** కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. బ్రిటన్‌కు చెందిన ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ కేసుతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో ఈ అభియోగ పత్రాన్ని ప్రత్యేక కోర్టులో సమర్పించింది. రాబర్ట్ వాద్రాపై ఇది రెండో మనీలాండరింగ్ ఛార్జిషీట్. ఈ ఏడాది జులైలో షికోపుర్ భూముల వ్యవహారంలో ఈడీ ఆయనపై ఓ అభియోగ పత్రాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే.దిల్లీలోని ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ ప్రాంగణంపై 2016లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. డిజిటల్ డేటా, ఇతర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రాబర్ట్ వాద్రా పేరు వెలుగుచూసిందని, లండన్‌లోని ఓ స్థిరాస్తితో వాద్రాకు సంబంధం ఉందనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే 2017 ఫిబ్రవరిలో ఈడీ 'నగదు అక్రమ చలామణి చట్టం' కింద భండారీ తదితరులపై కేసు నమోదు చేసింది. లండన్‌లోని స్థిరాస్తికి సంబంధించి భండారీతో వాద్రా సంబంధాలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా గతంలో వాద్రాను విచారించింది. ఆయన ఈ ఆరోపణలను ఖండిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా.. 2016లో ఐటీ దాడులు జరిగిన వెంటనే సంజయ్ భండారీ లండన్‌కు పారిపోయాడు. అతడి అప్పగింత అభ్యర్థనను బ్రిటన్ కోర్టు తిరస్కరించింది. దిల్లీ కోర్టు జులైలో అతడిని పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించింది.

## కండువా ఊపుతూ హుషారెత్తించిన మోడీ



**పాట్నా, నవంబర్ 20:** ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అయ్యారు. . బిహార్‌లో ఎన్డీయే విజయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్న ప్రధాని మోదీ, 'గంచా మూమెంట్' తీసుకొచ్చారు. మెడలోని కండువా తీసి తలపై గుండ్రంగా తిప్పుతూ జనాన్ని ఉద్రూతలూగించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ప్రధాని ఉదయం నుంచీ చాలా ఉత్సాహంగా కనిపించారు. వేదిక వద్దకు చేరుకునే సందర్భంలో కూడా ప్రధాని తన కండువా గాల్లో ఊపుతూ అక్కడికి చేరుకున్న ప్రజల్ని ఉత్సాహపరిచే యత్నం చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
4 కరీంనగర్ శుక్రవారం 21 నవంబర్ 2025




సంపాదకీయం

# రాజకీయమంటే హంగామా చేయడమా!

రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృథా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీబార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చిన ప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తిచడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ డానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పుడు కూడా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది.అహంకారపూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

# అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ శిల

## అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా గుర్తింపు
## రోవర్ పంపిన చిత్రాలపై మరిన్ని పరిశోధనలు



**న్యూయార్క్, నవంబర్ 20:** అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ రాయిని గుర్తించింది. ఈ రాయి మార్స్ సహజ, భౌగోళిక నిర్మాణంతో పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నది. శాస్త్రవేత్తలు 80 సెంటీమీటర్ల పొడవున్న ఈ రాయికి 'ఫిప్సాక్స్‌లా' అని నామకరణం చేశారు. ప్రస్తుతానికి ఈ రాయిని ఎలియన్ రాక్‌గా పేర్కొంటున్నారు. ఈ రాయిని సెప్టెంబర్ 19న గుర్తించారు. నాసా పెర్సెవరెన్స్ రోవర్ పంపిన ఈ రాయిని చూసి నాసా శాస్త్రవేత్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోవర్ జెజెరో క్రేటర్ సమీపంలోని వెర్నోడెన్ ప్రాంతంలోని రాళ్లపై అధ్యయనం జరుపుతున్నది. రోవర్ మాస్ట్‌క్యామ్-జెడ్ కెమెరా ఈ రాయిని గుర్తించి ఫొటో తీసింది. ఈ ఫొటోను నాసా బ్లాగ్ పోస్ట్‌లో షేర్ చేసింది. ఫిప్సాక్స్‌లా మరో సౌర వ్యవస్థకు చెందింది కావొచ్చునని తెలిపింది. ఈ రాయి చిన్న డెస్క్‌ను పోలి ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. మరో సిద్ధాంతం ఏంటంటో ఇది ఉల్కాపాతం ఫలితంగా కూడా వచ్చి ఉండవచ్చని పేర్కొంటున్నారు. క్యూరియాసిటీ రోవర్ 2014లో రెండు మీటర్ల వెడల్పు లెబనాన్ ఉల్కను, 2023లో కాకో ఉల్కను గుర్తించింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు జెజెరో క్రేటర్‌లో ఇలాంటి లోహాలను గుర్తించాలని ఆశించారు. ఈ రాక్‌ను నాసా పరిశోధకుల బృందం గతవారంలో నిశితంగా పరిశీలించింది. రాయి ఆకారం, పరిమాణం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని రాళ్లతో పోలిస్తే భిన్నంగా ఉందని పేర్కొంది. పెర్సెవరెన్స్ రోవర్ సూపర్‌క్యామ్ లేజర్, స్పెక్ట్రోమీటర్లతో చేసిన విశ్లేషణలో ఈ రాయిలో ఐరన్, నికెల్ మూలకాలు ఎక్కువ సాంద్రతతో ఉన్నట్లుగా గుర్తించారు. అంగారకుడి ఉపరితలంపై ఇలాంటి మూలకాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహశకలాల కేంద్ర భాగాల్లో ఏర్పడే ఐరన్-నికెల్ ఉల్కలలో అధికంగా ఉంటాయి. ఈ క్రమంలో మరో సౌర వ్యవస్థ నుంచి మార్స్‌పైకి వచ్చి ఉండవచ్చని నాసా అంచనా వేస్తున్నది.

# అమెరికాతో 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం

## అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం



**వాషింగ్టన్, నవంబర్ 20:** భారత్-అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి ప్రయోగించే ఈ మిసైల్.. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు. రీయాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి.. ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టీన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా.రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం కోసం రష్యా తమ ట్యాంకులపై లోహపు బోన్లను అమర్చిందంటే.. వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. మొత్తం 93 మిలియన్ డాలర్ల ఆయుధాలను విక్రయించేందుకు భారత్-అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో 45.7 మిలియన్ డాలర్ల విలువైన జావెలిన్ మిసైల్ వ్యవస్థలు, సంబంధిత హార్డ్‌వేర్‌ను అగ్రరాజ్యం అందించనుంది. దీంతోపాటు 47.1 మిలియన్ డాలర్ల విలువైన ఎక్స్‌కాలిబర్ ప్రొజెటక్టైల్స్, ఇతర సైనిక పరికరాలను విక్రయించనుంది. తొలివిడతలో భాగంగా జావెలిన్ ఎఫ్‌జీఎం-148 మిసైల్స్, 25 జావెలిన్ లైట్‌వెయిట్ కమాండ్ లాంఛ్ యూనిట్స్ వంటి వాటిని భారత్‌కు అందించనుంది.

# బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం

## 27మంది మంత్రులు కూడా ప్రమాణం ● ప్రమాణం చేయించిన గవర్నర్
## హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు



**పాట్నా, నవంబర్ 20:** బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. సీఎంగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్ర ఓమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సీఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.






# ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

## శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, నవంబర్ 20:** ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. గురువారం శ్రీనగర్‌లో వీరిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు. వీరందరూ ఢిల్లీ బ్లాస్ట్ లో ముఖ్యమైన పాత్ర పోషించారని దర్యాప్తు ఏజెన్సీ చెబుతోంది. టీవల ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు ఎవరి పేరున రిజిస్టర్ అయిందో అతనైన(అమీర్ రషీద్ అలీ)ని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదికి సాంకేతిక సహాయం అందించిన డానిష్ అలియాస్ జాసిర్ బిలాల్ వాని లను ఔఎం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో పూర్తి కుట్రను వెలికితీసే ప్రయత్నాలలో భాగంగా వీరిద్దరినీ ఇంటరాగేట్ చేస్తోంది.కాగా, ఈ పేలుడు ఘటన జరిగిన వెంటనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖ దీనిపై దర్యాప్తును ఎన్ఐఏకి అప్పగించింది. దాడికి కారణమైన గ్రూపులోని ప్రతి సభ్యుడిని గుర్తించి అరెస్టు చేయడానికి ఏజెన్సీ వివిధ రాష్ట్ర పోలీసు దళాలతో కలిసి పనిచేస్తోంది. నవంబర్ 10న ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్‌లో మ-ుష్కరమూకలు జరిపిన పేలుడులో 15 మంది మరణించారు.

# కల్తీ నెయ్యి కేసులో వైవీ విచారణ

**హైదరాబాద్, నవంబర్ 20 :** టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సీపీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్‌తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవీ సుబ్బారెడ్డిని విచారించారు.

# సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్

- ముందే దాచుకున్న అండాలతో ఎప్పుడైన గర్భం
- ఉపాసనా కామినేని పోస్ట్‌తో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి




**నేటి సాక్షి, హైదరాబాద్:** టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో రకంగా మంచిదే. కొత్త అంశాలను నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే...ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు. కెరీర్‌పై దృష్టి పెట్టే మహిళలు.. తమ ఎగ్స్‌ను ఫ్రీజ్ చేసుకోవాలని, ఆ తర్వాత తమకు నచ్చిన సమయంలో గర్భాన్ని దాల్చాలని ఉపాసన సలహా ఇచ్చారు. ఆ సలహాపై దేశ వ్యాప్తంగా చర్చ మొదలైంది. డాక్టర్లు, ఇన్‌ఫ్లూయన్సెర్లు, సోషల్ మీడియా యూజర్లు ఉపాసన వ్యాఖ్యలను తొలుత తప్పుపట్టారు. ఆ వ్యాఖ్యల పట్ల స్పష్టత కావాలని కొందరు ఆన్‌లైన్‌లో ఆమెను అడిగారు. ఈ నేపథ్యంలో ఉపాసన మళ్లీ ఎగ్ ఫ్రీజింగ్ గురించి స్పందించారు. అండాల సంరక్షణపై ఆరోగ్యకరమైన చర్చ జరుగుతున్నట్లు ఆమె చెప్పారు. తన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చకు దారితీయడం సంతోషకరమని అన్నారు. ప్రజల స్పందన గౌరవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎగ్ ఫ్రీజింగ్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఆమె వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవాలను ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. పెళ్లి, ఫలదీకరణ గురించి ఆమె తన పోస్టులో రాశారు. తనకు 27 ఏళ్ల వయసులో పెళ్లి జరిగిందని, తన ఇష్టపూర్వకంగా జరిగిందని, 29 ఏళ్ల వయసులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, 36 ఏళ్ల వయసులో తనకు తొలి సంతానం కలిగిందని, 39 ఏళ్ల వయసులో కవల పిల్లలకు జన్మనివ్వనున్నట్లు ఉపాసన తన పోస్టులో తెలిపారు. పెళ్లి, కెరీర్ మధ్య పోటీ సహజమే అని, కానీ నిండు జీవితంలో అవి రెండు ముఖ్యమే అని, అయితే నేను ఆ రెండింటికి టైం ఫిక్స్ చేసుకున్నానని, తన హక్కును తాను వినియోగించుకున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. మర్యాద పూర్వకంగా స్పందిస్తున్న తన ఫాలోవర్లకు ఉపాసన థ్యాంక్స్ చెప్పింది. ఉద్యోగ సంస్థలు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కెరీర్ కౌన్సిలింగ్‌లో మాట్లాడుతూ.. మహిళలకు అతిపెద్ద బీమా తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడమే అని ఆమె అన్నారు. ఎందుకంటే ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలన్న అంశాలపై నిర్ణయం తీసుకోవడం సులువు అవుతుందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయవచ్చు అని ఆమె అన్నారు. ఎంత మంది పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను ఉపాసన ప్రశ్న అడిగిన సమయంలో.. అమ్మాయిల కన్నా అబ్బాయిలే ఎక్కువ మంది చేతులు లేపారు. దీనిపై ఉపాసన స్పందిస్తూ.. ఇది ప్రగతిశీల భారత్‌కు నిదర్శనమన్నారు. ఉపాసన చేసిన ఆ సూచన వల్ల ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. తన సలహా జీవసంబంధమైన పరిమితులకు భిన్నంగా ఉన్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. ఫెర్టిలిటీ చికిత్స సులువైన అంశం కాదన్నారు. ఐవీఎఫ్, ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. బ్యాంకుల్లో కోట్లు ఉన్నవాళ్లు ఎగ్ ఫ్రీజింగ్ గురించి సలహా ఇవ్వడం సులువే అన్నారు. ఐవీఎఫ్ చికిత్సకు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రతి ఏడాది లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సిట్టింగ్ కూడా ఖర్చు చేయలేని మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ అండాలను ఫ్రీజ్ చేసినా.. అవి చివరకు విజయవంతంగా గర్భం దాల్చేం అవకాశం ఉంటుందో లేదో చెప్పలేమని మరో గైనిక్ డాక్టర్ అన్నారు.

## బీజేపీ కోరుట్ల టౌన్ అధ్యక్షుడి సస్పెన్షన్

**పార్టీ నియమాల ఉల్లంఘన ● అధిష్టానం క్రమశిక్షణా చర్యలు.!**



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ నాయకత్వం 'కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు బింగి వెంకటేష్'ను పార్టీ నుంచి తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేసింది. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరించడమే కాకుండా, సీనియర్ నాయకులపై సోషల్ మీడియాలో చేసిన పోస్టులు పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించాయని రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ కన్వీనర్ రవీందర్ విశ్వనాథ్ జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

### సోషల్ మీడియా పోస్టులే కారణం

వెంకటేష్ ఇటీవల సోషల్ మీడియా వేదికల్లో పార్టీ కీలక నాయకులపై విమర్శనాత్మక వ్యాఖ్యలు చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ పోస్టులు పార్టీ అంతర్గత క్రమశిక్షణను భంగపరిచే విధంగా ఉన్నాయని, పలుమార్లు హెచ్చరించినప్పటికీ ఆయన అదే విధానాన్ని కొనసాగించినట్లు కమిటీ అభిప్రాయపడింది. దీంతో శాసనాత్మక చర్య తప్పనిసరిగా మారిందని వివరించారు.

### తక్షణ అమలులోకి సస్పెన్షన్.!

ఈ సస్పెన్షన్ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు బీజేపీ రాష్ట్ర కార్యాలయం స్పష్టం చేసింది. సస్పెన్షన్ కాపీలను రాష్ట్ర అధ్యక్షుడికి, జిల్లా అధ్యక్షుడికి పంపించినట్లు కమిటీ వెల్లడించింది. సస్పెన్షన్ అనంతరం కోరుట్ల బీజేపీ వర్గాల్లో చర్చలు జోరందుకున్నాయి. పార్టీ భవిష్యత్ చర్యలు ఎలా ఉంటాయన్న దానిపై స్థానిక నాయకులు దృష్టి సారిస్తున్నారు.

## కుమార్తె, భార్యపై కత్తితో దాడి

**భార్య మృతి**



**ఖమ్మం, నవంబర్ 20 (నేటి సాక్షి):**

తన కుమార్తెతో పాటు తన భార్యపై కూడా కత్తితో భాస్కర్ అనే వ్యక్తి గురువారం ఉదయం 7 గంటల సమయంలో దాడికి పాల్పడిన సంఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందింది. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గట్టయ సెంటర్ లో ని జిఎంఆర్ ఫంక్షన్ హాలు లో మృతురాలు గోగుల వాణి ( 36) పని చస్తోంది. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలంలో గల నేరడ గ్రామస్తురాలు ఆమె. దాడికి పాల్పడి కత్తితో మెడనుకోసిన నిందితుడు భాస్కర్ ఆమె భర్త. వీరిద్దరికీ 9వ తరగతి చదువుతున్న కుమార్తె హార్షవర్ధిని , ఏడవ తరగతి చదువుతున్న మహేంద్ర అనే పిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నట్లు సమాచారం. ఈరోజు ఉదయం ఏడు గంటలకు జరిగిన ఈ సంఘటన తో ఆ ప్రాంతంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మృతురాలి బంధువులు అందించిన సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని , కేసు నమోదు చేసుకొని , దర్యాప్తు ప్రారంభించారు. కాగా నిందితుడు భాస్కర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# నిబంధనలు పాటించే మిల్లర్లకే ధాన్యం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, నవంబర్ 20 (నేటి సాక్షి):**

నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలివరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు, తదితరులు పాల్గొన్నారు.



# క్రికెటర్ స్మృతి మంధాన పెళ్లి

**బాలీవుడ్ సింగర్ పలాశ్ ముచ్చల్‌తో ఏడడుగులు**

**23న పెళ్లి అంటూ కొత్త జంటకు శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని**

**న్యూఢిల్లీ, నవంబర్ 20:** మహిళలవరల్డ్ కప్ విజేత స్మృతి మంధాన పెళ్లి తేదీ వచ్చేసింది. ప్రపంచకప్ టోర్నీ ముగిసినప్పటి నుంచి మంధాన వివాహంపై వస్తున్న కథనాలకు ఎట్టకేలకు వెడ్డింగ్ కార్డ్‌తో ఎండ్ కార్డ్ పడింది. బాలీవుడ్ సింగర్ పలాశ్ ముచ్చల్‌తో ఈ ముద్దుగుమ్మ ఏడడుగులు నడువనుందనే వార్తలు వినిపించాయి. నవంబర్ 23 ఆదివారం ఈ స్టార్ జంట మూడుముళ్ల బంధంలోకి అడుగుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏకంగా ప్రధాని నరేంద్ర మోడీ ధ్రువీకరించడం విశేషం. కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మోడీ.. పెళ్లి తేదీని బహిర్గతం చేశారు. భారత మహిళల జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఈమధ్య నెట్టింట తెగ వైరలైంది. వరల్డ్ కప్‌లో తన ఆటతో పాటు ఆమె పెళ్లి పత్రిక కూడా సోషల్ మీడియాలో తెగ తిరిగింది. నవంబర్ 20వ తేదీన స్మృతి-పలాశ్ వివాహం అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ప్రచారం జరిగింది. అంతేనా.. వీరి వివాహ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో వైరలైంది కూడా. మహారాష్ట్రలోని స్మృతి మంధాన స్వస్థలం సాంగ్లీలో జరగనుందని.. ఇప్పటికే పలువురికి ఆహ్వానాలు కూడా అందాయని కథనాలు వచ్చాయి. అవన్నీ ఇప్పుడు నిజం కాబోతున్నాయి. కాకపోతే పెళ్లి తేదీ 20 నుంచి 23కు మారిందంతే. ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షల సందేశంతో ఈ విషయం బయటకొచ్చింది. 'స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ నవంబర్ 23న పెళ్లి చేసుకోబోతున్నారని తెలిసి సంతోషిస్తున్నా. ఈ శుభసందర్భంగా ఇరుకుటుంబాలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక్కరిగా ఉంటూ..ఒకరి సమక్షంలో ఒకరు ఐకమత్యంగా ఉంటూ సాగాలని కోరుకుంటున్నా. వారి లక్ష్యాలు నెరవేరాలని, జంటగా వృద్ధి సాధించాలని, పరస్పర అవగాహనతో వీరిద్దరి జీవితం ఆనందమయం కావాలని ఆశిస్తున్నా. మంధాన, పలాశ్‌లు నమ్మకంతో కొత్త జీవితాన్ని ఆరంభించనున్నారు. ఒకరికొకరు మద్దతుగా ఉంటూ, బాధ్యతగా వ్యవహరిస్తూ.. ప్రేమానురాగాలతో వర్ధిల్లాలి' అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. ఇటీవలే ఇండోర్‌లోని ప్రెస్ క్లబ్‌లో 'మంధానతో మీ అనుబంధం గురించి చెప్పండి?స అని జర్నలిస్టులు పలాశ్‌ను అడిగారు. అందుకు .. 'మంధాన త్వరలోనే ఇండోర్ కోడలు కాబోతోంది. ఇప్పుడు మీకు ఈ విషయం మాత్రమే చెప్పగలను. ఇంకేం చూస్తున్నారు.. మీకు హెడ్‌లైన్ ఇచ్చేశాను' అని పలాశ్ బదులిచ్చాడు. అతడి మాటలతో ఇరువురి పెళ్లిపై స్పష్టత వచ్చేసింది. అయితే.. వరల్డ్ కప్‌లో ఆడతున్న మంధాన కూడా ఈ విషయంపై స్పందించాల్సి ఉంది. ప్రపంచ కప్ ముందు ఆస్ట్రేలియాపై రెండు శతకాలతో చెలరేగిన మంధాన ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డ్ విజేతగా నిలిచింది. ఏడాది జూలై 19, శనివారం ఈ డాషింగ్ ఓపెనర్ 29వ వసంతంలో అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పలాశ్ తన కలల రాణికి తన మనసుపుస్తకాన్ని ఆవిష్కరిస్తూ పుట్టిన రోజున శుభాకాంక్షలు తెలిపాడు. మన ప్రయాణం మొదలైనప్పటి నుంచి నువ్వే నా ప్రశాంతత. నా కన్ఫ్యూజన్ కూడా. నా బిగ్గెస్ట్ చీర్ లీడర్ నువ్వే. నాలో స్ఫూర్తిని నింపేది కూడా నీవే. ఒత్తిడిలోనూ కూల్‌గా ఉండడం నిన్ను చూసే నేర్చుకున్నా. హ్యాపీ బర్త్ డే స్మృతీ' అంటూ తన ప్రేమ సందేశాన్ని రాసుకొచ్చాడు. మనసైనోడి నుంచి విషెస్ అందుకున్న మంధాన.. నువ్వే నా హార్ట్ బీట్ అనే అర్థం వచ్చేలా 'థ్యాంక్యూ మై బాయ్' అనే పోస్ట్‌కు లవ్ ఎమోజీలతో బదులిచ్చింది.

## హిందూసమాజాన్ని వేదనకు గురి చేసిన రాజమౌళి

**క్షమాపణలు చెప్పకుంటే సినిమాలు ఆపేస్తాం**

**విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్**

**నేటి సాక్షి, హైదరాబాద్:** హనుమంతుడుపై టాలీవుడ్ సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పకపోతే.. కచ్చితంగా ఆయన సినిమాలు ఆపేస్తాం అంటూ విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది. తండ్రి మనోభావాలను సైతం కించపరుస్తూ మాట్లాడారని విశ్వహిందూ పరిషత్ తెలుగు రాష్ట్రాల క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడు, కృష్ణుడు, హనుమంతుడు దేవుళ్లుగా కనిపించలేదా? అని ప్రశ్నించారు. హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని దర్శకుడు రాజమౌళిని రవికుమార్ హెచ్చరించారు. రాజమౌళి వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని తీవ్ర వేదనకు గురిచేశాయని పేర్కొన్నారు. 'ప్రముఖ దర్శకుడు రాజమౌళి గారు హిందూ సమాజం ముందు గల్లీ స్థాయి వ్యక్తిగా దిగజారిపోయారు. హనుమంతుడికి, మీ క్లిప్స్ రిలీజ్ అవకపోవడానికి సంబంధం ఏంటి?. కృష్ణుడు నీ దృష్టిలో జగద్గురువు కాదు. రాముడు, కృష్ణుడి, హనుమంతుడిపై మీరు చేసిన విమర్శలను విశ్వహిందూపరిషత్ ఖండిస్తుంది. మీ వ్యాఖ్యలను ధర్మ ద్రోహంగా భావిస్తాం. అంజనేయ స్వామిని నిందించడం మీకు ఫ్యాషన్‌గా మారింది. మదం, గర్వంతో మాట్లాడిన ప్రేలాపనలుగా భావిస్తాం.మీ తండ్రిని కూడా బాధించేలా మాట్లాడావు. మీ ప్రచారాలకు, మీ క్లిప్స్ కి హనుమంతుడికి సంబంధం ఏమిటి. కాసుల గర్వంతో మాట్లాడితే విశ్వహిందూ పరిషత్ క్షమించదు. బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పు. దైవాన్ని అపహాస్యం చేసేలా మీ సినిమాల్లో ఉంటే.. విశ్వహిందూ పరిషత్ ఆ సినిమాలు ఆపేస్తుంది' అని సత్య రవికుమార్ వార్నింగ్ ఇచ్చారు.



# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY








# కన్నీటి వీడ్కోలు

## ముగిసిన హిడ్మా, రాజే అంత్యక్రియలు

**సుక్మా జిల్లా పువర్తి గ్రామంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, అతని సహచరి రాజే అంత్యక్రియలు బుధవారం ఉదయం ఘనంగా ముగిశాయి. గ్రామం చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి వందలాదిమంది ఆదివాసీలు తరలివచ్చి వీడ్కోలు పలికారు. హిడ్మా శవయాత్ర గ్రామంలో ప్రవేశించిన దశ నుండి వాతావరణం ఉద్రిక్తంగా మారింది. కుటుంబసభ్యుల విలాపంతో గ్రామం నిండిపోగా, భద్రతా సిబ్బంది పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు.**

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### పువర్తిలో చివరి వీడ్కోలు

### ఆంక్షలను ధిక్కరించిన ఆదివాసీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడు మిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ మోస్ట్ వాంటెడ్ మడావి హిడ్మా అతడి భార్య రాజే అలియాస్ రాజక్క అంత్యక్రియలు గురువారం సాయంత్రం హిడ్మా స్వగ్రామమైన ఛత్తీస్గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా పువ్వర్తి గ్రామంలో ముగిశాయి. బుధవారం రాత్రి మృతదేహాలకు పోస్ట్‌మార్టం పూర్తి అవ్వడంతో భారీ బందోబస్తు నడుమ గురువారం ఉదయం మృతదేహాలను ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. హిడ్మా దంపతుల అంత్యక్రియల్లో పాల్గొనేందుకు పరిసర గ్రామాల ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి ప్రజలు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో పువ్వర్తి గ్రామం జన సంద్రంగా మారింది. కీకారణ్యంలో ఎక్కడ చూసినా జనమే కనిపించారు. మరోవైపు పువ్వర్తి గ్రామం కన్నీటి సంద్రంగా మారింది. హిడ్మా దంపతుల మృతదేహాలను చూసిన అతడి బంధువుల రోదనలు మిన్నంటాయి. హిడ్మా మృతదేహాన్ని గుండెలకు హత్తుకున్న అతడి తల్లి కన్నీరు మున్నీరుగా విలపించారు.ఒక్కసారి లే కొడుక అంటూ రోదించింది..



### ఆంక్షలను ధిక్కరించిన జనసంద్రం

భద్రతా బలగాలు ముందుగానే కఠిన ఆంక్షలు విధించి, గ్రామంలోకి ప్రవేశం కోసం ప్రత్యేక అనుమతి పాసులు అమలు చేసినప్పటికీ, పక్కపక్క గ్రామాల ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అధికారులు ఊహించని పరిణామంగా నిలిచింది. పరిస్థితులు క్లిష్టంగా మారవచ్చని భావించిన పోలీసులు పలు సార్లు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, తమ 'అడవి బిడ్డకు' చివరి వీడ్కోలు చెప్పేందుకు వచ్చిన ప్రజలు వెనుదిరగకుండా ముందుకు సాగారు. మహిళలు, వృద్ధులు, యువకులు తరలివచ్చి హిడ్మాపై ఉన్న ప్రభావాన్ని మరోమారు స్పష్టం చేశారు.

### ఉద్వేగభరితంగా ముగిసిన అంత్యక్రియలు

హిడ్మా తల్లి మాంజు విలాపం హృదయ విదారకంగా మారింది. నిలబడలేని స్థితిలో ఉన్న ఆమెను గ్రామస్తులు ఆదుకోవాల్సి వచ్చింది. హిడ్మా, రాజేలకు ప్రత్యేకంగా చెక్కతో ఏర్పాటు చేసిన దహన వేదిక వద్ద గ్రామ పెద్దలు పురాతన సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. భద్రతా బలగాలు దూరం నుంచి పరిస్థితిని పర్యవేక్షించగా, గ్రామంలో ప్రతి ప్రవేశ బిందువులో ఇంటెలిజెన్స్ సిబ్బంది ములుగుల నిఘా కొనసాగించారు. వందలాది ఆదివాసీలు, బంధువులు, పక్క గ్రామాల ప్రజలు కలిసి వీడ్కోలు పలికిన ఈ అంత్యక్రియలు హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో కూడా వైరల్ అయ్యాయి.









# హిడ్మా.. అడవి'తల్లి' గుండెలో చివరి గాయం!



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** "అమ్మ గుండెలు ముక్కలుముక్కలైన రోజు.. పువర్తి గ్రామం కన్నీటి సముద్రమైంది.. ఒకప్పుడు 'అడవి గాయపడింది.. నేను కట్టు కడతాని' ఇంటి గడప దాటిన బిడ్డ.. ఇప్పుడు ఆ గాయాలతోనే నిశ్శబ్ద శరీరంగా తిరిగి వచ్చాడు.! సూర్యుడు సుక్మా కొండల వెనుక దాక్కుంటుండగా.. పువర్తి చిన్న గూడెంలో ఒక తల్లి గుండె పగిలే శబ్దం వినిపించింది. 'అమ్మా.. అడవి గాయపడింది.. గాయాలకు కట్టు కడతాన'ని చిన్నప్పుడు ఆమె కాళ్లు పట్టుకొని అడవి పట్టిన కొడుకు.. ఇప్పుడు ఆ గాయాలను మరింత లోతుగా చేసుకొని, నిర్జీవంగా మోసుకొచ్చారు. మాంజు అనే ఆ తల్లి నడవలేని శరీరంతా బోరున పడి 'కొడుకా.. రా..' అని పిలిచిన పిలుపు.. అడవి గుండెల్లో శాశ్వతంగా ప్రతిధ్వనిస్తోంది.!

### అడవి బిడ్డ.. ఇంటికి తిరిగి రాలేదు!

చిన్న గూడెంలో గూడు.. కేవలం 70 ఇళ్లలో సగం ఇప్పటికే తాళాలు వేసి నిశ్శబ్దంగా ఉన్నాయి. హిడ్మా శరీరం ఊరి చివర బోడి చెట్టు కింద పడగానే.. ఆ తల్లి కళ్లలోంచి జాలువారిన కన్నీళ్లు భూమిని తడిమాయి. 'నీవు వెళ్లినప్పుడు అడవి గాయపడిందన్నావు.. ఇప్పుడు నా గుండెనే గాయపరచి వెళ్తున్నావా'.. అని ఆమె ఏడ్చిన మాటలు గాలిలో కలిసిపోయాయి. పక్కనే హిడ్మా సహచరి రాజే శరీరం కూడా ఉండటంతో.. రెండు గుండెలు ఒకేసారి పగిలిన శబ్దం వినిపించింది.

### ఆకాశాన్నంటిన కన్నీటి సెలయేళ్లు

పోలీసు బందోబస్త్, చెక్‌పోస్టులు, బారికేడ్లు.. అన్నీ ఛేదించుకొని వందలాది మంది ఆదివాసీలు పరుగులు తీశారు. ఎవరి కళ్లలోనూ భయం లేదు.. కేవలం ఒకే ఒక్క బాధ.. మా బిడ్డను చివరిసారి చూడాలన్న తాపత్రయం.! ఆడవాళ్లు తలపాగాలు విప్పి ఏడుస్తూ.. మగవాళ్లు మౌనంగా నిలబడి కన్నీటిని మింగుతూ.. ఆ రాత్రి పువర్తి గ్రామం మొత్తం ఒకే ఒక్క గుండెలా కొట్టుకుంది. అంత్యక్రియలు ముగిసినా.. ఆ కన్నీళ్లు ఇంకా ఆగలేదు. ఆ ఏడుపు ఇంకా ఆగదు.

### ఒకప్పుడు అజేయుడైన అడవి సింహం.. ఇప్పుడు నిశ్శబ్దం

కోటి ఎనభై లక్షల బహుమతి పెట్టిన ఆ శిరస్సు.. ఒకప్పుడు పువర్తి అడవుల్లో సోలార్ లైట్ల కింద సమావేశాలు పెట్టేది. ఆ గొంతు ఒక్కసారి ఆదేశిస్తే వందల మంది ఆయుధాలు ఎత్తేవారు. ఆ గొంతు ఇప్పుడు శాశ్వతంగా మూగబోయింది. రెండేళ్లలో వందలాది మంది సహచరులు లొంగిపోతే.. ఒంటరిగా మిగిలిన హిడ్మా చివరి పోరాటంలో కుప్పకూలాడు. అతని శరీరం మట్టిలో కలిసిపోయినా.. ఆ తల్లి గుండెలో మాత్రం ఆ గాయం ఎప్పటికీ మానదు.

**అడవి గాయపడింది.. ఇప్పుడు గాయమే అడవైపోయింది.. చివరిసారిగా మంటలు ఆరిపోయాయి. ఆ రాత్రి పువర్తి గ్రామం నక్షత్రాల కింద నిశ్శబ్దంగా మారిపోయింది. ఒక తల్లి ఇంకా 'కొడుకా..' అని పిలుస్తోంది. ఆ పిలుపుకు జవాబు లేదు. ఆ పిలుపుకు ఎప్పటికీ జవాబు రాదు. అడవి గాయపడిందని వెళ్లిన బిడ్డ.. ఇప్పుడు ఆ గాయాన్నే శాశ్వతంగా మిగిల్చి వెళ్లిపోయాడు.**

**ఆ గాయం పేరు.. హిడ్మా**
**ఆ గాయం ఇక మానదు!!**



# ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ

## పలువురు స్టార్ ప్లేయర్ల కోసం సిద్ధం

అబుదాబిలో డిసెంబర్ 16న ఐపీఎల్ 2026 మినీ వేలం జరగనుంది. ఇక పలువురు స్టార్ ప్లేయర్ల కోసం.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ అవుతున్నాయి. అయితే ఈసారి చాలా మంది ఆటగాళ్లు వేలంలోకి వస్తుండగా.. వారిపై భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకూ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడైన రిషబ్ పంత్ రికార్డును కూడా బద్దలు కొట్టేందుకు.. ఓ ముగ్గురు ప్లేయర్లు లైన్‌లో సిద్ధంగా ఉన్నారు. ఐపీఎల్ 19వ సీజన్ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. అయితే ఇది మినీ వేలం కావడంతో ఒకే రోజులో క్లోజ్ అవ్వనుంది. కామెరాన్ గ్రీన్ నుండి ఆండ్రీ రస్సెల్ వరకు.. పలువురు స్టార్ ఆటగాళ్ల కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్లకు సిద్ధమవుతున్నాయి. పంత్ పేరు మీదున్న రూ. 27 కోట్ల రికార్డు కూడా చెరిగే అవకాశం ఉంది. ఈ వేలంలో అందరి కంటే ముందున్న ఆటగాడు.. ఆస్ట్రేలియాకు చెందిన విధ్వంసక ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్. ఐపీఎల్ 2026 మినీ వేలంలోకి కామెరాన్ కూడా రానున్నాడు. ఐపీఎల్ 2024లో ఈ ప్లేయర్‌ని ఆర్సీబీ..ముంబై ఇండియన్స్ నుండి రూ. 17.5 కోట్లకు ట్రేడ్ చేసుకుంది. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌లో కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా ఆడలేకపోయాడు. కానీ ఈసారి ఫుల్ ఫామ్‌తో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో మెగా వేలంలో ఈ ఆటగాడి కోసం ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ ఉండబోతోంది. కామెరాన్ గ్రీన్‌పై రూ. 25 కోట్ల వరకు బిడ్ పడే అవకాశం ఉంది. ఇక 2014 ఐపీఎల్ నుండి కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడుతున్న ఆండ్రీ రస్సెల్‌ను..ఈసారి రిలీజ్ చేయడంతో మినీ వేలంలోకి రాబోతున్నాడు. గత సీజన్‌లో ఈ ఆల్‌రౌండర్‌ను మెగా వేలంలో రూ. 12 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. బ్యాట్, బాల్ రెండింటితోనూ మ్యాచ్‌ను మలుపు తిప్పగల



సామర్థ్యం ఇతని సొంతం. అందువల్ల ఆండ్రీ రస్సెల్‌పై భారీ బిడ్ పడే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీష పతిరానాను.. ఈసారి విడుదల చేసింది. ఐపీఎల్ 2025లో మతీషను రూ. 13 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. ఈ సూపర్ బౌలర్‌కు డెత్ ఓవర్లలో వికెట్లు తీయగల అద్భుతమైన సామర్థ్యం ఉంది. మతీష పతిరానాపై కూడా రూ. 10 కోట్ల వరకు బిడ్ పడే ఛాన్స్ ఉంది.



# నేటి నుండి యాషెస్ సిరీస్

### సిద్ధంగా ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా జట్లు

### పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం

టెస్టు క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మక సిరీస్ యాషెస్‌కు అంతా రెడీ అయ్యింది. ఆస్ట్రేలియా వేదికగా మరికొన్ని గంటల్లోనే ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్– ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ఈ యాషెస్ టెస్టు సిరీస్‌ను క్రికెట్‌లో అతిపెద్ద టెస్టు సిరీస్‌గా అభివర్ణిస్తారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నవంబర్ 21న పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈసారి ఈ సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇస్తుంది. ఇరుజట్ల ఆటగాళ్లు ఇప్పటికే నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ద్వైపాక్షిక సిరీస్‌లు ఎన్ని ఉన్నప్పటికీ, ఇరుజట్లు ఈ సిరీస్‌ను మాత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటాయి. ఈ సిరీస్‌లో నెగ్గాలని తీవ్రంగా ప్రయత్నిస్తాయి. ఈ క్రమంలోనే కాంట్రవర్సీలు, ప్రత్యర్థుల మధ్య మాటల యుద్ధాలు ఇవన్నీ ఇంకొక ఎత్తు! ఇందులో బ్యాటర్ సెంచరీ చేసినా, బౌలర్ ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ పేరు మార్మోగిపోతుంది. అలాంటి సిరీస్?కు ఆసీస్, ఇంగ్లాండ్ ప్లేయర్లు రెడీ అయ్యి, టెస్టు క్రికెట్ ఫ్యాన్స్?కు ఫుల్? మజా ఇవ్వనున్నారు.ఆస్ట్రేలియా పిచ్?లపై ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం ఉంది. రేపు పెర్త్ స్టేడియంలో జరగనున్న యాషెస్ తొలి మ్యాచ్‌లోనూ పిచ్ పేసర్లకే సహకరించవచ్చు! అలాగే ఈ పిచ్‌పై టెస్టుల్లో ఆసీస్‌కు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఆతిథ్య ఆస్ట్రేలియా ఇక్కడ నాలుగు మ్యాచ్‌లు గెలిచింది. పెర్త్ స్టేడియంలో జరిగిన అన్ని టెస్ట్ మ్యాచ్‌ల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు గెలిచింది. అందుకే ఈ మ్యాచ్‌లో టాస్ కీలక పాత్ర పోషిస్తుంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ తీసుకనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.పెర్త్ వేదికగా జరిగనున్న తొలి టెస్టు ఉదయం 7:50 గంటలకు ప్రారంభమవుతుంది. దీనికి అరగంట ముందు టాస్ పడుతుంది. టీవీలో స్టార్ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఛానెళ్లలో లైవ్ చూడవచ్చు. అలాగే జియో హాట్‌స్టార్ ఓటీటీలో లైవ్ స్ట్రీమింగ్ చేయవచ్చు. అయితే దీనికి సబ్‌స్క్రిప్షన్ తీలుకోవాల్సి ఉంటుంది. కానీ జియో యూజర్లకు ఎంపిక చేసిన ప్లాన్‌పై ఫ్రీగా అందిస్తోంది. కాగా, ఈ సిరీస్ 1882– 83లో ప్రారంభమైంది. అంటే దీని చరిత్ర 140 సంవత్సరాలకు పైమాటే! ఇరు దేశాలకు ఈ సిరీస్ ప్రతిష్ఠాత్మకం. ఇప్పటిదాకా యాషెస్‌లో 73 సిరీస్‌లు జరిగాయి. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా ఆసీస్ 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32 సార్లు సిరీస్‌లో దక్కించుకుంది. 7 సిరీస్‌లు డ్రా గా ముగిశాయి. ఇక టెస్టుల విషయానికొస్తే, 364 టెస్టు మ్యాచ్‌ల్లో ఆసీస్– ఇంగ్లాండ్ తలపడ్డాయి. ఇందులోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆసీస్ 152 టెస్టుల్లో విజయం సాధించగా, ఇంగ్లాండ్ 112 మ్యాచ్‌ల్లో నెగ్గింది. మరో 97 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇంగ్లాండ్ జట్టు: బెన్ డకెట్, జాక్ క్రాలే, ఓల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, బ్రైడాన్ కార్సే, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, మాథ్యూ పాట్స్, జోష్ టోంగ్, విల్ జాక్స్ ఆస్ట్రేలియా జట్టు : ఉస్మాన్ ఖవాజా, జేక్ వెదరాల్, మార్నస్ లాబుషేన్,స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, కామెరాన్ గ్రీన్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, బ్రెండన్ డాగెట్, స్కాట్ బోలాండ్, బ్యూ వెబ్‌స్టర్, జోష్ ఇంగ్లిస్, మైఖేల్ నెసెర్

# ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధం

### అబుదాబిలో డిసెంబర్ 16న వేలం

క్రికెట్ ప్రేమికులకు పండగలాంటి వార్త ఇది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. రాబోయే ఐపీఎల్ 2026 కోసం మినీ వేలం వచ్చే నెల జరగనుంది. దీనికి సంబంధించిన తేదీ, వేదిక వివరాలను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. ఈసారి వేలాన్ని విదేశాల్లోని అబుదాబిలోని ఎతిహాద్ అరేనాలో డిసెంబర్ 16న నిర్వహించనున్నారు. మినీ వేలానికి ముందు 10 జట్లు కలిసి మొత్తం 173 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వీరిలో 49 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడానికి ఇంకా 77 స్లాట్‌లు మిగిలి ఉన్నాయి. అన్ని జట్ల పర్సులలో కలిపి మొత్తం రూ.237.55 కోట్ల డబ్బు వేలంలో అందుబాటులో ఉంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. ఒక జట్టులో గరిష్ఠంగా 25 మంది ఆటగాళ్లు ఉండవచ్చు. పంజాబ్ కింగ్స్ 21 మందిని, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ చెరో 20 మందిని ఇప్పటికే రిటైన్ చేసుకున్నాయి. ఫ్రాంచైజీల వద్ద మిగిలిన డబ్బు లెక్కల ప్రకారం.. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా రూ.64.3 కోట్లు ఉన్నాయి. వీరు ఏకంగా 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. ఆండ్రే రసెల్, వెంకటేశ్ అయ్యర్ వంటి ఖరీదైన ఆటగాళ్లను కేకేఆర్ విడుదల చేయడం దీనికి కారణం. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ పర్స్‌లో రూ.25.5 కోట్లు మిగిలాయి. అయితే ముంబై ఇండియన్స్ మాత్రం అతి తక్కువ మొత్తంతో వేలానికి వెళ్తోంది. ఆ జట్టు వద్ద కేవలం రూ.2.75 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ వేలం ద్వారా కేకేఆర్ తమ జట్టును దాదాపు కొత్తగా నిర్మించుకోవడానికి మంచి అవకాశం ఉంది.



# బంగారు పతకానికి కూతవేటు దూరంలో..

### ప్రపంచకప్ ఫైనల్‌లో బాక్సర్ నిఖత్ జరీన్

ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీలో భారత మహిళా బాక్సర్ నిఖత్ జరీన్ ఆధిపత్యాన్ని చలాయిస్తుంది. ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్.. ఇప్పుడు మరోసారి ఫైనల్‌కు చేరి బంగారు పతకానికి కూతవేటు దూరంలో నిలిచింది. గురువారం జరిగిన పోరులో గెలిచి తుదిపోరుకు చేరడం ద్వారా నిఖత్ జరీన్ పతకాన్ని ఖాయం చేసుకుంది.మహిళల 51 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో బరిలో దిగిన నిఖత్ జరీన్.. ఉజ్బెకిస్థాన్ బాక్సర్ గనీవా గుల్సెవర్‌ను మట్టికరిపించింది. బాక్సింగ్ న్యాయనిర్ణేతలు అందరూ ఆమెను ఏకగ్రీవంగా విజేతగా ప్రకటించారు. దీంతో ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీ ఫైనల్లో నిఖత్.. చైనీస్ తైపీకి చెందిన గువో జి జువాన్‌తో బంగారు పతకం కోసం పోటీ పడనుంది. ఈ సందర్భంగా తెలంగాణకి చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ మాట్లాడింది. "చాలా ఏళ్ల తర్వాత మళ్లీ నాకు మెడల్ దక్కడం హ్యాపీగా ఉంది. రాబోయే రోజుల్లో ఇదే విధంగా ముందుకు సాగుతా. గతంలో సొంత గడ్డపై ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచా. ఇప్పుడు ఈ టోర్నీ సెమీఫైనల్‌లో గెలిచి.. ఫైనల్‌లో గోల్డ్ మెడల్ సాధిస్తానని ధీమాగా ఉన్నా"నని నిఖత్ జరీన్ చెప్పుకొచ్చారు. ప్రపంచ బాక్సింగ్ కప్ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటి వరకు ఐదుగురు బాక్సర్లు ఫైనల్ చేరారు. వారిలో 57 కిలోల విభాగం సెమీస్‌లో జాస్మిన్ 5–0తో కజకిస్థాన్‌కు చెందిన సర్సెన్బెక్‌పై నెగ్గింది. 57 కిలోల విభాగంలో జాదుమణి సింగ్, 55 కిలోల విభాగంలో పవన్ బర్త్వాల్, 60 కిలోల విభాగంలో సచిన్ సివాచ్, 70 కిలోల విభాగంలో హితేశ్ గులియా కూడా ఫైనల్లో అడుగుపెట్టారు.

# వన్డే సిరీస్‌కు టీమిండియా కెప్టెన్‌గా రాహుల్!

### దక్షిణాఫ్రికా వన్డేతో రోహిత్, కోహ్లీ పునరాగమనం



భారత్ –దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. మొదటి టెస్ట్ 30 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు నవంబర్ 22 నుంచి గౌహతిలో రెండో టెస్ట్ ఆడనుంది. దీని తరువాత, రెండు జట్లు నవంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనున్నాయి. వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఎలాంటి జట్టును సిద్ధం చేస్తుందో చాలా పేర్లు బయటకు వచ్చాయి. ఈసారి చాలా పెద్ద పేర్ల పునరాగమనం చర్చను మరింత పెంచింది. వన్డే సిరీస్‌కు కెప్టెన్సీ కెఎల్ రాహుల్‌కు దక్కే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఆడటం అనుమానంగా ఉంది. అటువంటి పరిస్థితిలో, రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించడం దాదాపు ఖాయం. భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్‌లు నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీల్లో జరగనున్నాయి.చాలా కాలం తర్వాత వన్డేల్లో భారత్ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ళు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకేసారి కనిపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన ఇటీవలి వన్డే సిరీస్‌లో రోహిత్ అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రారంభ మ్యాచ్‌లో తక్కువ పరుగులు చేసిన తర్వాత, అతను రెండో వన్డేలో అర్ధ సెంచరీ, మూడవ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా తన క్లాస్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన తర్వాత, అతను మూడవ వన్డేలో 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి భారత్‌ను గెలిపించాడు. ఛేజింగ్‌లో తనకంటే గొప్పవారు లేరని మరోసారి నిరూపించాడు. దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో ఈ జోడీ జట్టుకు రన్ మెషిన్ అవుతుందని భావిస్తున్నారు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఆసియా కప్‌లో గాయపడిన తర్వాత ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. అతని రాక టీమ్ ఇండియా బ్యాలెన్సింగ్‌ను మరింత బలోపేతం చేస్తుంది. హార్దిక్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాడు. వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఆస్ట్రేలియాతో జరిగిన %ాణ×% సిరీస్‌లో విశ్రాంతి ఇచ్చారు, కాని ఇప్పుడు అతను కూడా వన్డే సిరీస్‌లో తిరిగి రావచ్చు. అతని ఉనికి భారత బౌలింగ్‌కు పదును పెడుతుంది. అదేవిధంగా, దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం పరుగులు సాధిస్తున్న రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అతని ఫామ్, స్థిరత్వం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్.


# ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు

### బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ అండగా నిలిచాడు. కొందరు అతని ఎదుగుదలను ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని తెలిపాడు. కోల్‌కతా వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా ఓటమిపాలైంది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై భారత బ్యాటర్లు బంతిని డిఫెండ్ చేయలేకపోయారు. దాంతో పిచ్ క్యురేటర్‌పై విమర్శలు వచ్చాయి.అయితే క్యురేటర్ తప్పిదం లేదని, తాము కోరిన పిచ్‌నే ఇచ్చాడని మ్యాచ్ అనంతరం గంభీర్ స్పష్టం చేశాడు. తమ బ్యాటర్లే పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆడలేకపోయారని తెలిపాడు. దాంతో గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందనే అభిప్రాయం వ్యక్తమైంది. గౌహతి వేదికగా శనివారం నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానుండగా.. బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ గురువారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా గంభీర్‌పై వచ్చిన విమర్శలను తిప్పి కొట్టిన సితాన్షు కోటక్.. కొందరు పనిగట్టుకొని తమ హెడ్ కోచ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని అభిప్రాయపడ్డాడు.'క్యురేటర్‌పై విమర్శలు రావద్దనే గౌతమ్ గంభీర్ ఆ నిందను తనపై వేసుకున్నాడు. ఇతర దేశాలు కూడా వారి సొంతగడ్డపై తమ బలాలకు అనుగుణంగా ఉండే పిచ్‌లనే తయారు చేసుకుంటాయి. మేం కూడా సొంతగడ్డపై ఆడేటప్పుడు స్పిన్ పిచ్‌లపై ఆధారపడుతాం. స్పిన్నర్లకు కొంత సాయం లభించేలా నాలుగు, నాలుగున్నర రోజుల పాటు ఆట సాగే పిచ్‌లను ఆశిస్తాం. తొలి రెండు రోజులు పేసర్లకు సహకరించే పిచ్‌లను కోరుకుంటాం. తొలి టెస్ట్ పరాజయం అనంతరం జనాలు కేవలం గౌతమ్ గంభీర్ గురించే మాట్లాడుతున్నారు. బ్యాటర్ల వైఫల్యం గురించి కానీ బ్యాటింగ్ కోచ్ పనితీరును కానీ ప్రస్తావించడం లేదు. భారత్ ఓడిన ప్రతీసారి గంభీర్‌పైనే విమర్శలు వస్తున్నాయి. బహుషా గంభీర్ పట్ల కొంతమందికి వారి సొంత ఎజెండాలు ఉండవచ్చు. పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారు. ఇది చాలా తప్పు. కోల్‌కతా వంటి పిచ్‌లపై రాణించాలంటే బ్యాటర్ల ఫుట్‌వర్క్ బాగుండాలి. బౌలర్లు లెంగ్త్‌ను సరిగ్గా అంచనా వేయగలిగితే ఎలాంటి పిచ్‌పై అయినా రాణించగలరు. మరీ డిఫెన్స్ ఆడితే కూడా ఔటయ్యే ప్రమాదం ఉంటుంది. ఎందుకంటే బౌలర్లు స్థిరమైన ప్రదేశాల్లో బౌలింగ్ చేస్తూనే ఉంటారు. మేం మ్యాచ్‌కు ముందు కొన్ని విషయాలను మాత్రమే చర్చించగలం. ఎవరో ఒకరు రిస్క్ తీసుకోవాలి. మరొకరు బిజీ క్రికెట్ ఆడాలని మాత్రమే మాట్లాడుకుంటాం.'అని సితాన్షు కోటక్ చెప్పుకొచ్చాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# రజనీకి హెచ్‌టి అత్యున్నత గౌరవం

## 50 ఏళ్ల సినీ ప్రస్థానంపై ఫ్రంట్ పేజీలో ఫోటో

అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్థాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రిని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్‌లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవం అంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్‌ప్రైజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 1975లో 'అపూర్వ రాగంగళ్'తో సినీ రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈ నెలలో గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి - 2025) ముగింపు వేడుకల్లో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు.

# అలా చేస్తే నష్టమే

## ఏఐ మార్ఫింగ్ ఫోటోలు ప్రమాదకరం

## ఆందోళన వ్యక్తం చేసిన నటి కీర్తి సురేశ్

తన పేరుతో ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న ఏఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఏఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఏఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్‌లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఏఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ దుర్వినియోగం పై మరింత కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.






# అమీర్‌పేట్ సెంటర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతా!

## రాజు వెడ్స్ రాంబాయి డైరెక్టర్ సాయిలు

అఖిల్ రాజ్, తేజస్వి రావు జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' నవంబర్ 21న శుక్రవారం రిలీజ్‌కి సిద్ధం అవుతోంది. ఈటీవీ విన్ ఒరిజినల్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమాకు సాయిలు కంపాటి స్టోరీ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం స్వయంగా నిర్వహించారు. ఇప్పటికే విడుదలైన ప్రతి అప్‌డేట్ మంచి అంచనాలు తీసుకొచ్చింది. అయితే తాజాగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సాయిలు చేసిన కామెంట్స్ మాత్రం టాలీవుడ్‌లో పెద్ద చర్చగా మారాయి. మా సినిమా చిన్నదైనా, దాని వెనక ఉన్న ఎమోషన్ చాలా పెద్దది. పల్లెటూరి కథలు, అమాయకమైన ప్రేమ, ఊర్లో జరిగే నిజ జీవిత సంఘటనలు నాకు తెలుసు. నేను విమానం నుంచి దిగి వచ్చే హీరోల కథలు రాయలేదు. మన దగ్గర జరిగిన నిజమైన కథను తీసుకొచ్చా. ఈ సినిమా 15 ఏళ్ల పాటు నరకం చూసిన ఒక జంట నిజ జీవితాన్ని ఆధారంగా చేసుకున్నదని దర్శకుడు చెప్పారు. అలాగే సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయొద్దు, సినిమా నచ్చకపోతే వదిలేయండని అభిమానులకు కోరుతూ.. మా టీమ్ ఎంత కష్టపడిందో మీకు సినిమా చూస్తే అర్థమవుతుంది. మన కష్టానికి తగిన ఫలితం తప్పకుండా వస్తుందని అంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయొద్దని కోరుతూ.. 'ఈ సినిమాకు నెగెటివ్ టాక్ వస్తే అమీర్‌పేట్ సెంటర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతా!' అని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమా టీమ్ కష్టాన్ని నమ్మి ఇలాంటి ఛాలెంజ్ చేస్తున్నానని చెప్పారు. సాయిలు కంపాటి స్టేట్‌మెంట్ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి సినిమాపైనే పడింది.



# కళ్యాణి ప్రియదర్శి కొత్త చిత్రం ప్రారంభం

కళ్యాణీ ప్రియదర్శన్ ఇవాళ మలయాళ చిత్ర సీమలో స్టార్ హీరోయిన్. అగ్ర కథానాయకుల సినిమాలను మించి పోయి... ఆమె నటించిన 'లోకా' పార్ట్ వన్ 300 కోట్లకు పైగా గ్రాస్‌ను వసూలు చేసింది. దీంతో ఒక్కసారిగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలకు క్రేజ్ పెరిగిపోయింది. ప్రస్తుతం కార్తీ సరసన 'మార్షల్' సినిమాలోనూ, 'జయం' రవి 'జీనీ'లోనూ ఆమె నటిస్తోంది. అలానే 'లోకా' మూవీ సక్సెస్ తర్వాత కళ్యాణీ ప్రియదర్శన్ తో సినిమా తీయడానికి చాలామంది మేకర్స్ తహతహలాడుతున్నారు. ఇదిలా ఉంటే... పొటెన్షియల్ స్టూడియోస్ సంస్థ తన ఏడో సినిమాను కళ్యాణ్ ప్రియదర్శన్ తో మొదలు పెట్టింది. గతంలో 'మాయ, మానగరం, మాన్ స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్' వంటి విజయవంతమైన సినిమాలను ఈ నిర్మాణ సంస్థ రూపొందించింది. ఈ సినిమాలో 'నాన్ మహానల్లా' ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రలు పోషించబోతున్నారు. ఈ మూవీతో ధీరవియం ఎస్.ఎన్. దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రవీణ్ భాస్కర్, శ్రీకుమార్ దీనికి దర్శకుడితో కలిసి స్క్రీన్ ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తుండగా, గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. ఎస్‌ఆర్ ప్రకాష్ బాబు, ఎస్‌ఆర్ ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో బుధవారం ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.



# జయకృష్ణ మూవీకి జివి సంగీతం

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో 'జెమినీ' కిరణ్ మూవీని ప్రొడ్యూస్ చేస్తున్నారు. దీనికి 'ఆర్.ఎక్స్. 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకుడు. అజయ్ భూపతి 'ఆర్.ఎక్స్. 100' తర్వాత 'మహాసముద్రం', 'మంగళవారం' చిత్రాలను రూపొందించారు. దర్శకుడిగా ఇది ఆయనకు నాలుగో సినిమా. జయకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అతని సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. గతంలో రవీనా టాండన్ పలు తెలుగు చిత్రాలలో హీరోయిన్ గా చేసింది. రాషాకు మాత్రం ఇదో తొలి తెలుగు సినిమా. ఇక తాజాగా ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేసినట్టు మేకర్స్ తెలిపారు. అజయ్ భూపతి గతంలో దర్శకత్వం వహించిన సినిమాలకు చైతన్ భరద్వాజ్, అజనీశ్ లోకనాథ్ సంగీతం అందించారు. జీవీ ప్రకాశ్ కుమార్‌తో అజయ్ భూపతి వర్క్ చేయడం ఇదే మొదటిసారి. గడిచిన 19 సంవత్సరాలలో జీవీ ప్రకాశ్ కుమార్ వందకు పైగా సినిమాలకు సంగీతాన్ని అందించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు స్వరాలు సమకూర్చాడు. అయితే జయకృష్ణ హీరోగా పరిచయం కాబోతున్న సినిమాకు అతను సంగీతాన్ని అందించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మరి ఈ సినిమా ఏ స్థాయిలో మ్యూజికల్ హిట్ గా నిలుస్తుందో చూడాలి.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
21 నవంబర్ 2025


# బీసీ రిజర్వేషన్ రానిదే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే సహించేది లేదు




## బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్

**నేటి సాక్షి. కొమురం భీం ఆసిఫాబాద్ :** బీసీ రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను వంచించి రిజర్వేషన్ ఇస్తానంటూ ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రిజర్వేషన్ కాకుండానే ఎన్నికలకు వెళ్తామంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు రానున్న రోజుల్లో బీసీలు కాంగ్రెస్, బిజెపిలకు తగిన బుద్ధి చెప్తారు అన్నారు బిజెపి ఎంపీలు తక్షణమే బీసీ బిల్లును పార్లమెంట్లో ప్రస్తావని తేవాలన్నారు, లేని పక్షాన బిజెపి ఎంపీలను రాష్ట్రంలో తిరగనీయకుండా చేస్తామని హెచ్చరించారు, బీసీల ఓట్లతో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపిలు బీసీలను మోసం చేస్తున్నాయన్నారు బీసీలకు 42% రిజర్వేషన్ చేయకుంటే ఊరుకునేది లేదన్నారు బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీలపై సమితి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని 42% బీసీ రిజర్వేషన్ కోసం రానున్న రోజుల్లో జిల్లాలో ఉధృతంగా ఉద్యమిస్తామని బీసీ రిజర్వేషన్ కాకుండా ఎన్నికల నిర్వహిస్తే బీసీలు ఎన్నికలను బహిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులు కోట వెంకన్న, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరగడే మారుతి పటేల్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లోబడి లవ్ కుమార్, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ మాచర్ల శ్రీనివాస్, %లూఖ% రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్ యాదవ్, రెడ్డిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనిముల శంకర్, పద్మశాలి సంఘం ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షులు అనుమడ్ల శ్రీకాంత్ ,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, గంగ పుత్ర సంగం జిల్లా అధ్యక్షులు పర్రె యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కావుడే మోతిరావ్, శెండే నాందేవ్, నీకోడే హనుమంతు, జెఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్ల సమస్య తక్షణమే పరిష్కరించాలి

- ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి
- కేంద్ర ఆర్థిక శాఖా మంత్రికి లేఖ

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రిటైర్ అయిన రైల్వే, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ అనేది అత్యంత కీలకమైన అంశమని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తిరుపతి సిఆర్ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తిరుపతి ఎంపీ గురుమూర్తికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెన్షనర్లను బాధిస్తున్న ముఖ్య సమస్యల గూర్చి ఆయనకి వివరిస్తూ, ముఖ్యంగా 2026 సంవత్సరానికి ముందు పదవీ విరమణ చేసిన వారిని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ లో చేర్చకపోవడంతో వస్తున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చేయాలని ఎంపీని కోరారు. ఇక ఈ అంశంపై వెంటనే స్పందించిన తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కి లేఖ రాశారు. ఎంపీ లేఖలో పేర్కొన్న ముఖ్యాంశాలు పరిశీలిస్తే దేశ సేవ కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన సుమారు 69 లక్షల మంది పెన్షనర్లు ఇప్పుడు పెన్షన్ రివిజన్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన




వ్యయం, వైద్య ఖర్చుల దృష్ట్యా, పెన్షన్ రివిజన్ లేకపోవడం వీరికి తీవ్ర ఆర్థిక భారంగా మారిందని, వీరి నిజమైన హక్కైన పెన్షన్ రివిజన్‌ను 8వ వేతన సంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ లో చేర్చడం అత్యవసరమని ఎంపీ తన లేఖలో కేంద్ర మంత్రిని కోరారు. వృద్ధాప్యంలో సీనియర్ సిటిజన్లకు గౌరవం, భద్రత, ఆర్థిక స్థిరత్వం కల్పించడం ప్రభుత్వ బాధ్యతని గుర్తు చేశారు. పెన్షనర్లకు న్యాయం జరిగేలా ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు వేగంగా తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# తిరుచానూరులో ఉచిత కంటి శుక్ల శస్త్ర చికిత్స శిబిరం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** ప్రపంచ ప్రసిద్ధి చెందిన శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్లో కంటి శస్త్ర శిక్ష చేయబడుతుందని చికిత్స పొందిన వారికి ఎటువంటి ఖర్చు లేకుండా ఐవాల్ లెన్స్ నల్ల కళ్ళద్దాలు మరియు మందులతో సహా శస్త్ర చికిత్స చేయబడుతుందన్నారు. శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై మరియు మంజుల మంగపూడి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి శుక్ల సస్త్ర చికిత్స శిబిరం తిరుపతి రూరల్ మండలం తిరుచానూరులోని శ్రీ ఎన్నారై ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నవంబర్ 20 నుండి 26 తారీకు వరకు ఏడు రోజులు ఉచితంగా కంటి పరీక్షలునిర్వహించబడతాయని, 24 నుండి 28 వరకు కంటి శుక్లాం పొర గల వారికి మాత్రమే ఉచితంగా ఆపరేషన్ చేయబడతా యి అని తెలియజేశారు.బిపి షుగర్ ఇతర వ్యాధులకు మందులు వాడుతున్న వారు శిబిరానికి వచ్చేటప్పుడు తీసుకొని రావాలని తెలిపారు. కంటి శాస్త్ర చికిత్స జరిగిన రెండు గంటల తర్వాత ఇంటికి వెళ్ళవచ్చు లేకుండా ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శాస్త్ర చికిత్సలో నిర్వహించబడతాయి. ఆధార్ కార్డు తప్పనిసరిగా గంట తీసుకుని రావాలని డాక్టర్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నందకం ఆస్పత్రి డాక్టర్ నవీన, శ్రీ ఎన్ ఆర్ ఐ అధినేత తేజస్విని , రిటైర్డ్ ఎ ఎస్పీ నరసింహా రెడ్డి, రిటైర్డ్ డిఎస్పీ శ్రీనివాసులు,మల్లం చంద్రమౌళి రెడ్డి శంకర నేత్రాలయం నిర్వాహకులు రంజిత్, ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ లకు జనాభా కు తగినట్లు వాటా కల్పించాలి



**నేటి సాక్షి. కొమరం భీమ్ ఆసిఫాబాద్ :** తెలంగాణ ముదిరాజ్ మహాసభ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు సెర్ల మురళీధర్. ఈరోజు తేదీ 19.11.2025 బుధవారం రోజున కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇప్పల నవెగాం లో 11వ వార్షికోత్సవ వేడుకలు 21-11-2025 రోజున జరుపుకోవాలని ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సెర్ల మురళీధర్ గోడ ప్రతులు ఆవిష్కరించారు. ఆత్మ గౌరవం ఎజెండా పల్లె పల్లె కు ముదిరాజ్ జెండా ఎత్తి కొమురం భీం జిల్లా ముదిరాజలకు రావలసిన హక్కులు అభయహస్తం కామారెడ్డి BC డిక్లరేషన్ లో చెప్పిన విధముగా 42% విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలి. పెరిగే రిజర్వేషన్లలో ముదిరాజ్ లకు జనాభా కు తగినట్లు మా వాటా ఇవ్వవలసిందిగా కోరుతున్నాము రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలి అభయ హస్తం లో పేర్కున్న హామీ ప్రకారం పెరిగే రిజర్వేషన్లులలో జివో. 15 తేది 19-02-2009 ముదిరాజ్ / ముత్తరాసి / తెనుగోల్లు బి.సి.డి నుండి బి.సి.ఏ పునరుద్ధరణ చేసి తక్షణమే బి.సి. ఏ లో చేర్చాలి. అన్ని జిల్లాలలో విష రిప్ సొసైటీల ఎన్నికలు పూర్తి చేయాలి మత్యసంపద దోపిడీ నివారనకొరకు మత్య సంరక్షణ చట్టం ఏర్పాటు చేయాలి. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి 1000 కోట్లు రూపాయలు కేటాయించాలి. తెలంగాణ మత్యశాకకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి, వివిధ పదకాల రూపంలో మత్యకార కుటుంబాలను ఆదుకోవాలి. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో ముదిరాజు లకు అవకాశం కల్పించాలి. GO.M.S.NO 98,22:22-01-1964 ( 8 ) , GO.M.S.NO.74, GO.M.S. NO.4,GO.M.S.NO.6 జీవోల ప్రకారం చెరువులు కుంటలపై మత్యసంపద పై తెనుగు / ముత్తరాసి /ముదిరాజ్, బెస్త, గంగపుత్ర మరియు గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు వుండే విధముగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సెర్ల మురళీధర్ కోరుతున్నారూ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. 1) పులి సతీష్ %-% మండల అధ్యక్షులు 2) బోడ్ల శ్రీను 3) గుమ్ముల బాలేష్ 4) ఏటకార్ల రవి 5) శ్రీకాంత్

## ఆధునిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్య

### అందిస్తున్న శ్రీవాణి విద్యా మందిర్ హై స్కూల్



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 20 :** మరికల్ మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ వారు నిర్వహించిన భగవత్ గీతా కంఠస్థ పోటిల్లో బహుమతులు సాధించి జిల్లా స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు శ్రీవాణి పాఠశాల యాజమాన్యం శ్రీమతి & శ్రీ పూర్ణిమ వెంకటేశ్వర్లు గారు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వినీతమ్మ గారు అభినందనలు తెలియచేస్తు కృష్ణవేణి (10వ ),మౌనిక, నరేందర్(7వ ),అక్షిత (5వ ), మహమ్మద్ నిషు (4వ),బ్రమరాంబిక, మానస, నవ్య, సాత్విక్ రెడ్డి (2వ) మరియు రిత్వికశ్రీ (1వ తరగతి) విద్యార్థులను మరియు ఉపాధ్యాయుడు రామాంజనేయులు గారిని సన్మానించడం జరిగింది.ఇదే రీతిలో పాల్గొని జిల్లా స్థాయిలో మరోసారి ఉత్తమ ప్రదర్శన కనపరచాలి అని విద్యారులకు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


## మంత్రి లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపిన నాయకులు



**నేటిసాక్షి(పెగడపల్లి) :** ఏడుమోటలపల్లి గ్రామానికి ఐకేపీ వరి ధాన్యం సెంటర్ ప్రభుత్వ స్థలం ఎన్ని ఎకరాలు ఉంటే అంత మొత్తం మంజూరు చేసినా గౌరవ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీవో మధుసూదన్, రేవన్యూ మండల అధికారులు తహసీల్దార్. ఆనంద్,ఆర్ఐలు. శ్రీనివాస్, జమున, ఏడుమోటాలపల్లి గ్రామస్థుల, తండా వాసుల, మహిళా సంఘాల రైతుల తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ. కార్యక్రమంలో లైవ్ ఐక్య వేదికా గిరిజన బంజారా సంఘం ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు. నగావత్ జీవన్ నాయక్, ఏడుమోటాలపల్లి మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, హక్కుల పోరాట సమితి కన్వీనర్ నగావత్ శ్రీను నాయక్. కులం పెద్ద అజ్మీరా రామ నాయక్, మాజీ ఉపసర్పంచ్ అజ్మీరా బక్క నాయక్, నగావత్ కిషన్ నాయక్, నగావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు అజ్మీరా హరిలాల్ నాయక్, ఈరవేణి రాజమల్లు, ఆకుల విష్ణు నాయకులు తిరుపతి రెడ్డి, తీర్మాల్ రెడ్డి తోట తిరుపతి, కుంటయ్యా, ఈరవేణి నరేష్, అజ్మీరా రోజా, వీవోఏ అజ్మీరా జ్యోతి, డైరెక్టర్ అజ్మీరా అంజన్న తదితరులు పాల్గొన్నారు

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తాం

- నాగేశ్వరావు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందని చౌడేపల్లి మండల సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు నాగేశ్వర్ నాయుడు అన్నారు. గురువారం మండలంలోని ఆమిని గుంట గడ్డంవారిపల్లి, పెద్ద కొండామర్రి పంచాయతీ లలో సంస్థ గత ఎన్నికలను నిర్వహించారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు నాయకులు కార్యకర్తలను గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీగా చరిత్రకెక్కిందన్నారు.నూతనంగా ఎంపికైన కమిటీ లు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దుర్గా పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.ఆమిణిగుంట పంచాయతీ అధ్యక్షుడిగా శంకర,పరికిదొన పంచాయతీ అధ్యక్షుడిగా చంగల్రాయుడు గడ్డంవారిపల్లి అధ్యక్షుడిగా మునివెంకటప్ప,పెద్దకొండామర్రి కి సుబహాన్ లను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా కమిటీ సభ్యులు సైతం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు హరిప్రసాద్ రాయల్,సీనియర్ నాయకులు,ఆవుల రామచంద్రయ్య,పంజాని పల్లి బాబు,విజయభాస్కర్ రెడ్డి,జంపాల శ్రీనివాసులు,వేలూరు సుబ్రహ్మణ్యం,పూల చంద్రమౌళి,ఆయా పంచాయితీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## బాధిత కుటుంబాలను పరామర్శించిన...

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి**



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల పరిధిలోని చీమలకుంటపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను దోపాట రాజేశ్వరరావు బామండ్ల రాజవ్వ కుటుంబ సభ్యులను గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు . అనంతరం బాధిత ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్నాయకులు బామండ్ల ఆంజనేయులు, కుసుంబ తిరుపతి, పోలవేణి మల్లేశం,జంగిటి ప్రకాష్, కర్ర కొమురయ్య, భామండ్ల అనిల్,పోలవేని శ్యామ్, తాళ్ల పెల్లి రవి తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**డా కవ్వంపల్లి సత్యనారాయణ**



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని దాచారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పెద్దాల మల్లవ్వ,గాజుల సరస్వతి, జంగపెల్లి బాలయ్య లు అనారోగ్యం తో మృతి చెందగా మానకొండూరు ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి,మనోధైర్యం కల్పించారు. వీరితో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు బైర సంతోష్,స్థానికులు బోడిగే రామచంద్రం, పెంటమిది రాజేశం,గాధగొని రామస్వామి, కనగండ్ల పోచయ్య, కనగండ్ల నర్సయ్య, ఇల్లందుల శ్రీనివాస్, దయ్యాల శ్రీపాల్,దిటి అంజయ్య,ఎర్వాడి మల్లయ్య, బోడిగే రాజయ్య,బెజ్జంకి రాయమల్లు తదితరులు కలరు

## మా నాయకుడు కష్టాల్లో ఉన్న వేళ పుట్టినరోజు జరుపుకోవడం సరికాదు....

**తుంటి సుధా యాదవ్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మంగళంకు చెందిన వైసీపీ చంద్రగిరి నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు తుంటి సుధా యాదవ్ ఈ ఏడాది తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉంటుంటున్నాని తనకు ఎంతో ఆప్తుడిగా, ఆదర్శ నాయకుడిగా భావించే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుతం అక్రమ మద్యం కేసులో అరెస్ట్ అయి జైలు శిక్ష అనుభవిస్తున్నందున, ఈ పరిస్థితుల్లో తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం భావ్యం కాదని భావించినట్లు సుధా యాదవ్ తెలిపారు. తమ నాయకుడు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కష్టాల్లో ఉన్న సమయంలో తన పుట్టినరోజు జరుపుకోవడం సరికాదని భావించి, ఈ ఏడాది అన్ని కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు అయన ప్రకటించారు. కూటమి ప్రభుత్వం రాజకీయంగా ఎదురుకోలేక కుట్రపూరితంగా మా నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై అక్రమ మద్యం లిక్కర్ కేసులో ఇరికించి జైలుకు పంపారని ఆయన నమ్ముకున్న ఆ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో కడిగిన ఆణిముత్యంలా బయటకు వచ్చి ప్రజలకు ప్రజా సేవ చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు నా నిర్ణయానికి తన అనుచరులు, అభిమానులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ధర్మన్న కుంట చెరువు పై విచారణ చేపట్టాలి

- **మరికల్లో తోలబండ212,215, ధర్మన్న కుంట చెరువుపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి....**



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 20 :** అక్రమాలపై పోరాటం చేస్తామని పిలుపునిచ్చింది. పోరాడుతోందని .సిపిఐ. సహాయ కార్యదర్శి ఎస్. సంతోష్. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు. పి. వెంకటేష్ లు అన్నారు. గురువారం మరికల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ధర్మన్న కుంట చెరువు, తూలబండ పై .పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో కొందరు గుట్టు సప్పుడు కాకుండా లోగోట్టులో పెట్టి సర్వే నెంబర్లు గల పేర్ల మీద చేసుకోవడం జరిగినది సర్వే నెంబరు 212. 215 సర్వే నెంబర్లు గవర్నమెంట్ భూమి కలిగి ఉండును ఎట్టి భూమిని కొందరు 2023లో ఆ ఒక్క భూమిని వాళ్ళ పేర్ల మీద మార్చుకుని నారాయణపేట సబ్ రిజిస్టర్ ఆఫీసులో డాక్యుమెంట్లను ఏర్పాటు చేయించినారు ఇట్టి డాక్యుమెంట్లో ఒకరు ఒకరికి ప 100. గజాల పేరు మీద నమోదు చేయించినారు వారికి కాగితలకే పరిమిత కావడం జరిగినది అట్టి సర్వే నెంబర్లు ఎన్నోసార్లు పేపర్ ప్రకటన ప్రభుత్వ అధికారులకు తెలియపరిచిన అధికారులు నేటి వరకు పట్టించుకోని లేని దాఖలు లేవని సిపిఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ సంతోష్ ఈనెల 16న సిపిఐ బస్సు యాత్ర మరికల్ పట్టణానికి చేరుకోగా నెల్లికంటి. సత్యం ఎమ్మెల్సీ. గారికి వినతి పత్రం అని సమర్పించడం జరిగినది ఇట్టి విషంపై స్థానిక ఎమ్మార్వో. ఆర్డీవో. కలెక్టర్ గార్లు పూర్తిస్థాయిలో వితరణ చేపట్టాలని అధికారులను కోరుతున్నాము లేని విడల మరి ధర్మన్న కుంట 212 .215 సర్వేనెంబర్ లో గల భూములపై జెండాల పార్టీ రైతులకు పేద ప్రజలకు పంచే విధంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తక్షణమే వ్యక్తి సర్వేనెంబర్ ల పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని అధికారులను కోరుతా ఉన్నాము కావున పూర్తిస్థాయిలో సిపిఐ పార్టీ సారథ్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కోరుతున్నాము ఇట్లు సిపిఐ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నాము ఎట్టి కార్యక్రమంలో సిపిఐ .లిజిల్లా సహాయ కార్యదర్శి సంతోష్. సిపిఐ. జిల్లా కార్యవర్గ సభ్యులు. పి వెంకటేష్ సమితి సభ్యులు మొగులయ్య .రమేష్ తదితరులు పాల్గంటున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు శిక్షణా కార్యక్రమం




- **ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నిధులతో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి, మహిళా అధ్యయన విభాగం ఆధ్వర్యంలో సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయంపై రామచంద్రాపురం మండలంలోని కుప్పంబాదూరు గ్రామం లో మంగళవారం నుంచి గురువారం వరకు 3 రోజులుగా మహిళలకు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించి, మహిళలు వ్యాపార వేత్తలుగా మారేలా ప్రోత్సహించి, తద్వారా ఆర్థిక సాధికారత సాధించేలా చేయడమే ఈ కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశమనిఈకార్యక్రమ నిర్వాహకురాలు మరియు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, డా.నీరజ అన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో ,మహిళలకు, ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత, సాగు పద్ధతులు వివరించి, జీవామృతం, బీజామృతం, పంచగవ్య తో పాటుగా, వివిధ రకాల కషాయాల తయారీ విధానాలను ప్రత్యక్షంగా చేసి చూపించడం జరిగింది. అనంతరం, తీగ, దుంప మరియు ఆకు కూరల విత్తనాలను పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ మండల టీం లీడర్ విమల, క్లస్టర్ మెంటార్ మిథున్ రెడ్డి, మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ రాగమ్మ, నాచురల్ ఫార్మింగ్ హెల్త్ న్యూట్రిషన్ మేఘన, యూనిట్ ఇంచార్జి లాలెమ్మ, ఐ సి ఆర్ పి సుబ్రహ్మణ్యం రెడ్డి, రామయ్య, మోడల్ మేకర్ మోహన్ రెడ్డి, తదితరులు రిసోర్స్ పర్సన్లు గా విచేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 30 మంది మహిళలు, ప్రాజెక్ట్ అసిస్టెంట్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

# తమిళనాడు రైతుల విజ్ఞాన యాత్ర

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** తమిళ నాడు రాష్ట్రం, వేలూరు జిల్లాకు చెందిన 20 మంది రైతులు 'ఆత్మ' సౌజన్యంతో నాలుగు రోజుల విజ్ఞాన యాత్రకు రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. నాల్గవ రోజు తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామానికి చెందిన రాస్ కృషి విజ్ఞాన కేంద్ర దత్తత రైతు అయ్యప్ప నాయుడు తన పొలంలో ఆచరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. ఈ యాత్రలో భాగంగా అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న చెరకు, మల్బరీ, పట్టు పురుగుల పెంపకం, ఆ రైతు తయారు చేస్తున్న ఘన మరియు ద్రవ జీవామృతం, పంచగవ్య, దశపర్ణి కషాయం, అగ్ని అస్త్రం లాంటి వివిధ కషయాలు వారికి వివరించడం జరిగింది. ఈ విజ్ఞాన యాత్రలో పాల్గొన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త %డ% హెడ్ డా.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో రైతులు నెమ్మదిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై మొగ్గు చూపి రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తులు పండించాలని సూచించారు. అలగే నేల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రకృతి వ్యవసాయ పద్ధతులలోనే వీలవుతుందని కనుక రైతులు కంపోస్ట్ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు మొదలగునవి వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని, అలాగే పంటలపై వివిధ రకాల కషాయాలు వాడడం ద్వారా పురుగు మరియు తెగుళ్లను అదుపు చేయవచ్చని, తద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్, డా. ఎస్.శ్రీనివాసులు, దత్తత రైతు అయ్యప్ప నాయుడు, వేలూరు ఆత్మ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.



# ఎంపీ నిధులతో నంద్యాల పోలీస్ శాఖకు బొలెరో నియో వాహనం





- **శాంతిభద్రతల నిర్వహణ, పోలీసుశాఖ బలోపేతం కోసం అప్పగింత.**
- **నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నేటి సాక్షి నవంబర్ 20 నంద్యాల:** శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ కోసం, నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ కు ఒక బొలెరో నియో వాహనాన్ని తన ఎంపీ నిధులతో అందజేయడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా కార్యాలయంలో అనంతరం పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి లాంచనప్రాయంగా జెండా ఊపి బొలెరో నియో వాహనంను ప్రారంభించారు. తదనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షోహణ్ లు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం అందించడానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని,ప్రజా భద్రతను మెరుగుపరచడానికి, పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ఈ వాహనాన్ని అప్పగించామన్నారు. ఈ వాహనం ప్రత్యేకంగా పెట్రోలింగ్, చిన్న పిల్లలు, మహిళల భద్రత, అత్యవసర కాల్ల కోసం ఏర్పాటు చేయబడిందనీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తి యాప్ సేవలను రూపొందించిందనీ, అంటే పాఠశాలలు, కళాశాలలలో పెట్రోలింగ్, ఈవ్-టీచింగ్, లైంగిక వేధింపులు, బలవంతపు బాల్య వివాహం, గృహ హింస బెదిరింపులు తదితరవాటిని, ఈ వాహనాన్ని పోలీసు అధికారులు సంఘటన స్థలానికి వెంటనే చేరుకుని బాధితులకు సహాయం చేయడానికి ఉపయోగిస్తారన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
21 నవంబర్ 2025


# పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు




నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నేటి సాక్షి నవంబర్ 20 నంద్యాల :** కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపించిన, పర్యవేక్షణ కరువైన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని, నాణ్యత లోపంగా పనులు చేసే కాంట్రాక్టును కూడా బ్లాక్ లిస్టులో ఉంచుతామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, నంద్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. గురువారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షణలో నంద్యాల దిశా కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర అభివృద్ధికి నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంత శ్రామిస్తున్నారో ఎంపీలుగా మాకు తెలుస్తోంది. అన్ని శాఖల అధికారులు వీటిని గమనించి మన నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా, నిరంతర పనుల పర్యవేక్షణ, నాణ్యతప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పనులు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. మనకు కేంద్రం ఇచ్చిన నిధులు సకాలంలో ఖర్చు చేస్తే ఇంకా ఎక్కువ నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని ఇది అధికారులు గుర్తించి పనులు చేయాలని ఆమె కోరారు. అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. దిశా సమావేశంకు జాతీయ రహదారుల అధికారులు రాకపోవడం పట్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎక్కువ ఫిర్యాదులు ఆ రెండు శాఖల నుంచే వస్తున్నాయని జిల్లా కలెక్టర్ ద్వారా త్వరలో ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులతో ఈ నెలాఖర్ లోనే సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. 82 కేంద్ర ప్రభుత్వ పథకాలపై దిశా సమావేశంలో సమీక్షా నిర్వహించినట్లు ఆమె వివరించారు. నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి అన్ని శాఖల, అధికారుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి , డిప్యూటీ సి ఈ ఓ సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, రాష్ట్రస్థాయి దిశా కమిటీ మెంబర్ లు నూకల సుస్మిత, పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, యల్లాల బాబు, నంద్యాల జిల్లాస్థాయి దిశా కమిటీ మెంబర్ లు డాక్టర్ పి. బాబన్, డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి





- ధన్వాడ మండలం టిఆర్ఎస్ యూత్ నాయకులు నర్సింలు....

**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 20 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ నుండి మంత్రోనిపల్లి బస్సు సౌకర్యం కల్పించాలని ధన్వాడ మండల టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎం. నర్సింలు కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరు లతో మాట్లాడుతూ మరికల్ నుండి బస్సు రావడం లేదు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పించడం లేదన్నారు. గ్రామానికి సకాలంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో అటు గ్రామస్తులకు ఇటు విద్యార్థులకు ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. స్కూల్ పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు ప్రస్తుతం నడిచి పోవడానికి పాఠశాలకు వెళ్లేసరికి క్లాసులు జరుగు తున్నాయి. గతంలో బస్సు వచ్చేటప్పుడు చక్కగా పాఠశాలకు విద్యార్థులు పోయేవారు ఇప్పుడు ప్రస్తుతం సక్రమంగా పోవడం లేదన్నారు. ప్రభుత్వం మారితే బస్సులు రావా ఇది ఎంతవరకు న్యాయ మండి బస్సు డిపో మేనేజర్ గారికి అప్పుడు ఎందుకు వచ్చింది ఇప్పుడు ఎందుకు రావట్లేదు అని చెప్తున్నారు. వస్తాది వస్తాది అని చెప్తున్నారు. పిల్లల చదువుతూనే చెలగాటం ఆడొద్దు అండి దయచేసి బస్సును వెంబడినే పంపించండి పంపియకపోతే గ్రామస్తుల విద్యార్థుల ఆధ్వర్యంలో ధర్నాకు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎం నర్సింలు హెచ్చరించారు. .

# ముగిసిన 58వ గ్రంథాలయ జాతీయ వారోత్సవాలు

- నిజాముద్దీన్(ఎంపియుపి ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం)



**నేటి సాక్షి నవంబర్ 20 పాములపాడు :** పాములపాడు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి సి.వి. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్.ఎం- నిజాముద్దీన్ మరియు జిల్లా పరిషత్ తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాసులు లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం- నిజాముద్దీన్, జడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాసులు లు మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి విజ్ఞాన బండాగారాలు అని అన్నారు. ఈ గ్రంథాలయాలలో రకరకాల పుస్తకాలు, దినపత్రికలు, వార పత్రికలు, నవలలు, చరిత్ర పుస్తకాలు ఈ విధంగా చాలా అందుబాటులో ఉంటాయన్నారు. కనుక విద్యార్థులు, గ్రామ ప్రజలు, నిరుద్యోగులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వెళ్లి పుస్తక పఠనం చేసి, తన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, మరియు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠకులు వీరన్న, నాగిరెడ్డి , వెంకటేశ్వర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంథాలయ అధికారి-సి.వి.కృష్ణారెడ్డి తెలిపారు.

# సమగ్ర శిశు అభివృద్ధికి అంగన్వాడీలే పునాది




అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు

**నేటి సాక్షి,నల్లబెల్లి నవంబర్ 20 :** సమగ్ర శిశు అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలే పునాది వంటివని తాసిల్దార్ ముప్పు కృష్ణ, నర్సంపేట సిడిపిఓ మధురిమ, ఎంపీడీవో శుభనివాస్ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ శిశు ఆరోగ్యం, పోషణ, టీకా కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, మహిళలపై హింస వంటి సమస్యలను గుర్తించి ప్రజల్లో అవగాహన కల్పించడంలో అంగన్వాడీ టీచర్లు ముందుండాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, టీకాలు, గర్భిణీల సేవల్లో అంగన్వాడీ టీచర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి విజయ్ కుమార్, ఎంపీడీవో శుభనివాస్, ఎస్పైలు గోవర్ధన్, వెంకటరెడ్డి, ఎంఈఓ అనురాధ, ఏవో రజిత, నల్లబెల్లి, మేడేపల్లి వైద్యాధికారులు ఆచార్య, జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో అనేక లాభాలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** పుస్తక పఠనంతో బహుళ లాభాలు ఉన్నాయని గ్రంథాలయ అధికారి సోమశేఖర్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా చివరి రోజున స్థానిక ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల్లో డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన సామూహిక స్వీయ పట్టణము వారోత్సవాల ముగింపు వేడుకలు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయాలు ముఖ్య భూమికను పోషించాయని అన్నారు గ్రంథాలయాల్లో వివరించారు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం వల్ల నాలుగు నెలల బాబు మృతి



**నేటి సాక్షి, దమ్మ శ్రీధర్, (మంచిర్యాల్) నవంబర్ 20 :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర పిల్లల హాస్పిటల్ లో కార్తీక్ అనే బాలుడు మృతి చెందాడు, కాజీపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ సౌందర్యల కుమారుడు, కార్తీక్ ని సోమవారం ఉదయాన్నే నంజు కారణంగా హాస్పిటల్లో అడ్మిట్ చేశారు, మూడు రోజుల ట్రీట్మెంట్ తర్వాత బాలుడు చనిపోవడం జరిగింది,ఇది తెలుసుకున్న బంధువులు డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే బాలుడు చనిపోయాడని ఆందోళనకు దిగారు, బాలుడి మరణాన్ని గోప్యంగా ఉంచడంలో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్ ఎదుట బైఠాయించి, న్యాయం కావాలి చర్యలు తీసుకోవాలని డిమాండ్, చేశారు పోలీసులు హాస్పిటల్కి చేరుకొని విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

# కళ్యాణ లక్ష్మి.షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 20 :** సిర్పూర్ (టి)మండలంలోని రైతు వేదికలో ఈ రోజు 23 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి కోసం ప్రభుత్వం లాంఛనంగా ఇస్తున్న ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసిఫాబాద్ నుండి మాకుడి వరకు డబల్ బీటీ రోడ్డు, అచ్చెల్లి నుండి ఆరేగూడ వరకు బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ని కలిసి సిర్పూర్(టి) రైల్వే స్టేషన్ కు సంబంధించి పలు అభివృద్ధి పనుల గురించి వివరించానని,దక్షిణ్ ఎక్స్ ప్రెస్, బల్లార్షా ఎక్స్ప్రెస్ లకు సిర్పూర్ టౌన్ లో అదనపు స్టాపేజీ మరియు భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ సిర్పూర్ వరకు పొడిగించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో రహీముద్దీన్, ఎంపీడీఓ సత్యనారాయణ, ఆర్ఐ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్లు వేణు, సాయి, భాజపా మండల అధ్యక్షులు లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సొసైటీ అమలు చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- పాములపాడులో 72వ సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించిన ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్-రాయపాటి గోవిందు



**నేటి సాక్షి నవంబర్ పాములపాడు 20 :** ఈ రోజు పాములపాడు ఆంధ్రప్రగతి రైతు సేవా సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్- ఎస్.లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన 72 వ సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమములో ముఖ్య అతిథిగా పర్సన్ ఇంచార్జ్(చైర్మన్) రాయపాటి గోవిందు పాల్గొని, సహకార జెండాను ఆవిష్కరించి, సంఘ డైరెక్టర్లతో, సభ్యులతో, నాయకులతో, రైతులతో కలిసి సెల్యూట్ చేశారు అనంతరం ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘం చైర్మన్-రాయపాటి.గోవిందు, మేనేజింగ్ డైరెక్టర్- ఎస్ లక్ష్మణ్ నాయక్ లు మాట్లాడుతూ సొసైటీ అమలు చేస్తున్న అన్ని రకాల సేవలను తెలుసుకొని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా సంఘ సభ్యులు సంఘంలో తీసుకున్న పంట రుణాలను మరియు బంగారు రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అబివృద్ధికి సహకారం అందించాలని కోరారు.బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీతో రుణాలను ఇస్తున్నామని సంఘ సభ్యులు, ప్రజలు, రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్- ఎస్.లక్ష్మణ్ నాయక్, డైరెక్టర్లు బుక్క వెంకటస్వామి, చిన్న స్వామన్న , సొసైటీ సిబ్బంది ఎం.శ్రీనివాసులు, టీ.అశోక్, టి.విష్ణు, సంఘ సభ్యులు-జూటూరు నాయిని.మధు, నాయిని.కృష్ణయ్య ,తుమ్మలూరు వేంకటేశ్వర రెడ్డి, శ్రీకృష్ణ , ఇస్కాల లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు నూర్ భాషా సంఘం మండల అధ్యక్షుడు-పి.మౌలా హుస్సేన్, సీనియర్ విలేఖరి -వెంకటేశ్వరరావు, రైతులు ఎం.రవి, మేకల.భాస్కర్, భూషణం, శాంత, వెంకటేశ్వర్లు, అన్సర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరుకు అంగీకరించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే వేగేశనకు ధన్యవాదాలు తెలిపిన ఎంపీటీసీ తాండ్ర



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ లోని కొత్త నందాయ పాలెం మరియు నల్లమోతువారిపాలెం గ్రామాల అభివృద్ధికై కర్లపాలెం మండల పరిషత్ లో ఆమోదింపబడిన నిధుల విడుదల కోసం బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ను తన కార్యాలయంలో కలిసి అభ్యర్థిస్తున్న నల్లమోతువారిపాలెం ప్రాదేశిక నియోజవర్గ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు మరియు కొత్త నందాయ పాలెం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ తరపున ఆ గ్రామ సీనియర్ టీడీపీ నేత ఆట్ల అయ్యప్ప రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.శాసన సభ్యులు వేగేశన తో భేటీ అనంతరం ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, తన ప్రాదేశిక నియోజకవర్గంలోని నల్లమోతువారి పాలెం మరియు కొత్త నందాయ పాలెం గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ లో ఆమోదింపబడిన నిధులు విడుదల కై తక్షణ చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చిన ఎంఎల్ఏ వేగేశనకు ధన్యవాదాలు తెలియ చేశారు.

# అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



- తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న గౌ.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి/తిరుచానూరు, నవంబర్ 20 : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల తిరుపతి తిరుమల పర్యటన సందర్భంగా గురువారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం నిమిత్తం సాయంత్రం 4 గంటల 20 నిమిషాలకు తిరుచానూరు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింగల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ, జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, సి వి ఎస్ ఓ కె.వి.మురళీకృష్ణ, జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, టి టి డి బోర్డు మెంబర్ భాను ప్రకాష్, టిటిడి జెఈఓ వి.వీరబ్రహ్మం, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అడిషనల్ ఎస్ పి రవి మనోహరాచారి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ తదితరులు భారత రాష్ట్రపతి గారికి స్వాగతం పలికి పలికారు.ఆలయం వద్ద గౌ. భారత రాష్ట్రపతికి కి ఆలయం వద్ద వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆలయ మర్యాదలతో రాష్ట్రపతికి వేద ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందించారు. దర్శనానంతరం గౌ. రాష్ట్రపతి సా.5.25 గం.లకు తిరుమల బయల్దేరి వెళ్లారు.

# కాగజ్‌నగర్. మార్కెట్‌లో నీటి నిల్వ సమస్యపై సబ్ కలెక్టర్ పరిశీలన



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 20 :** కాగజ్‌నగర్ పట్టణంలోని మే-యిన్ మార్కెట్‌లో పలు దుకాణాల ముందు రోడ్డుపై నీరు నిల్వ ఉండటం వల్ల దుకాణ యజమానులు, వినియోగదారులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిలిచిన నీటిలో జారి పడి పలువురు గాయాలపాలయ్యారని వ్యాపారులు తెలిపారు. ఈ మేరకు పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు సమస్యను తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, బుధవారం మార్కెట్ వ్యాపారస్తులు సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం సబ్ కలెక్టర్ మార్కెట్ ప్రాంతంలోని సమస్యాత్మక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం త్వరలోనే డ్రైనేజ్, కల్వర్ట్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏ. రాజేందర్, మున్సిపల్ సిబ్బంది, మార్కెట్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్య ను వెంటనే పరిష్కరించాలి

- 39వ డివిజన్‌లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పర్యటనలో సమస్యలను సేకరణ
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**నేటి సాక్షి, గుంటూరు జిల్లా ప్రతినిధి :** ప్రజా సమస్య ఏదైనా సరే వెంటనే పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి 39వ డివిజన్‌లో పర్యటించారు. బుధవారం ప్రజా గ్రీవెన్స్‌లో నమోదైన సమస్యలను, డివిజన్ కు నేరుగా వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు. మారుతీ నగర్, నాయీ బ్రాహ్మణ కాలనీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, ఆక్రమణలు వంటి పలు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మారుతీ నగర్ 5వ లైన్‌లో రోడ్డుకు సంబంధించిన ఆక్రమణల పై స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకొని వచ్చారు.అలాగే మారుతీ నగర్ బి సి కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి, హాల్‌కు సంబంధించిన టెండర్ వివరాలను సేకరించి తనకు అందించాలని అధికారులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ముస్లింల స్మశాన వాటిక వద్ద జంగిల్ క్లియరెన్స్‌ను ఒక వారంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైల్వే ట్రాక్ రోడ్‌కు 3 మీటర్ల రోడ్ మంజూరు పై అధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. దూళిపాళ్ల ఆర్చి వద్ద రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించడమే కాకుండా, మారుతీ నగర్‌లో కొన్నిచోట్ల వీధి దీపాలు లేకపోవడంతో అవి వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య,రు-స్తుం బాబు,రఫీ, ఈశ్వరు, కొండబోయిన శ్రీనివాస్, అబ్దుల్ ఖాదర్ బుడే, మస్తాను, మేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ పోటీల్లో హైవెండ్ విద్యార్థులు ఎంపిక

భానుచంద్రా రెడ్డి,శరవాణి లను అభినందిస్తున్న హైవెండ్ ఎండి బొడ్డు సాయి మహేంద్ర బాబు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం లోని హైవెండ్ హైస్కూల్ కు చెందిన ఇరువురు విద్యార్థులు పిట్టు భానుచంద్రారెడ్డి చుండూరు శరవాణిలు ఫెన్సింగ్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారని హైవెండ్ హైస్కూల్ డైరెక్టర్ పెదమల్లు చాందిని తెలిపారు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియమ్ లో ఈ నెల పద్దెనిమిదవ తేదీన జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ పోటీలలో హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు హైవెండ్ స్కూల్ నుంచి నంగు తరుణ్మయి,నర్రావుల నందిని పుట్టా సాయి హర్షవర్ధన రెడ్డి నంగు అరుణకుమార్ రెడ్డి ఆట్ల దివ్యశ్రీ పిట్టు భానుచంద్రారెడ్డి చుండూరు శరవాణి పగడం కళ్యాణి రావి మణికంఠ చందు వివేక్ పఠాన్ హాసన్ ఖాన్ లు ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని ఆడారన్నారు ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయిన భానుచంద్రారెడ్డి శరవాణిలు ఈ నెల 24,25,26 న కోనసీమ జిల్లా మోరి గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాల లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చాందిని తెలిపారు భానుచంద్రారెడ్డి శరవాణి పి ఈ టీ వీరశేఖర్ లను హైవెండ్ ప్రాంగణం లో అభినందించారు ఈ కార్యక్రమంలో ఎండి బొడ్డు సాయి మహేంద్ర బాబు చైర్మన్ ఉదయ చంద్ర రావు డైరెక్టర్స్ వెంకటజ్యోతి ఆంజనేయ ప్రసాద్ ఉపాధ్యాయులున్నారు.

# పోలీసుల వరుస తనిఖీలలో వాహనదారులు ఎలెక్ట్



- హెల్మెట్ ధరించిన వారికి స్వీట్లు పంచిపెట్టిన కర్లపాలెం పోలీసులు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి మండల పరిధిలో ఉన్న పోలీసు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలు తనిఖీలు నిర్వహించడంతో తనిఖీలో భాగంగా హెల్మెట్ లేనివారు కి చలానా విధించడంతో వెంటనే వాహనదారులు హెల్మెట్ కొనుక్కొని తలకు పెట్టుకొని ప్రమాదం జరపకుండా జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందులో భాగంగా మరల కర్లపాలెం ఎస్సై రవీంద్ర వాహనాల తనిఖీలలో భాగంగా గురువారం కర్లపాలెం పోలీసులు సత్యవతి పేట వద్ద రహదారిపై హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని ఆపి వారికి మిఠాయిలు తినిపించి ఎంతో మందికి ఆదర్శంగా ఉంటున్నందుకు అభినందించారు. అదేవిధంగా హెల్మెట్ ధరించని వారిని ఆపి హెల్మెట్ ధరించకపోతే కలిగే నష్టాలను వివరిస్తూ వారికి ఫైన్ విధించారు. మొత్తం మీద పోలీసులు వాహనదారులకు స్వీట్ పెట్టడం పట్ల వాహనదారులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కర్లపాలెం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ రహదారి నియమాలను పాటించేవారిని తాము ఎప్పుడు గౌరవిస్తామని, అలాంటి వారి నోరు తీపి చేస్తే మరో 10 మంది పాటిస్తారని ఉద్దేశం అన్నారు. మొ-ఎత్తం మీద కర్లపాలెం పోలీసులు హెల్మెట్ పెట్టుకున్న వారికి నోట్లోకి స్వీట్లు పెట్టారు . పెట్టుకొని వారికి ఫైన్ విధించారు. ఇంక వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పార్ట్ పాటించకపోతే చర్యలు తప్పవని కర్లపాలెం ఎస్సై రవీంద్ర అన్నారు. ఆయన పోలీస్ సిబ్బంది ,కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
21 నవంబర్ 2025


# అసంపూర్తి రోడ్లను వెంటనే పూర్తిచేయాలని డిమాండ్

- బెజ్జంకిలో అర్ధనగ్న ప్రదర్శన,
- నిరసనకారులను అరెస్ట్ చేసిన పోలీసులు



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ, బేగంపేట్ గ్రామం నుండి మండల కేంద్రం వరకు భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన మరియు నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండలంలోని పలు ప్రధాన రహదారులు నెలలుగా అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. బేగంపేట్-బెజ్జంకి, బెజ్జంకి-గుండారం-కిష్టాపూర్, గుండారం-పేరకబండ-చౌడారం, బెజ్జంకి-కల్లేపల్లి-రేపాక, బేగంపేట్-వడ్లూర్-ఖాసింపేట, వీరాపూర్-బేగంపేట్, దేవక్కపల్లి స్టేజ్-వరుకోలు బ్రిడ్జ్, బేగంపేట్-గునుకుల కొండాపూర్ వంటి రోడ్లు పూర్తికాక ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నట్టు వివరించారు .నిరసన అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అధికారులు స్పందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ప్రజల ప్రయాణం, అత్యవసర సేవలు, వాణిజ్య కార్యకలాపాలు కూడా ప్రభావితమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులే తప్ప ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఇంతవరకు రోడ్డు నిర్మాణ పనులను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే రోడ్డు పనులను పూర్తి చేయాలని, లేదంటే మా నిరసనలను ఇంకా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసులు నిరసనకారులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, కచ్చు రాజయ్య, చింతల పల్లి సంజీవ రెడ్డి, దుంభాల రాజా మహేంధర్ రెడ్డి,ముక్కిస తిరుపతి రెడ్డి, చేలుకల తిరుపతి రెడ్డి, హన్మండ్ల లక్ష్మారెడ్డి,ముక్కిస రాజిరెడ్డి, అన్నాడి సత్యనారాయణ రెడ్డి,రాగుల మొండయ్య,బండి రమేష్, ఎలుక దేవయ్య,ఎల శేఖర్ బాబు,ధీటి రాజు, చేలుకల కొండల్ రెడ్డి,బిగుల్ల మోహన్, బిగుల్ల దుర్గ సుదర్శన్,వంగల నరేష్,లింగాల బాబు,తల్లాపెల్లి నరేష్,యలాల పర్శరాములు, ముక్కిస అంజిరెడ్డి,ఇట్టి రెడ్డి బాల్ రెడ్డి,ఆయిలేని నరసింహ రెడ్డి, కల్లూరి అజయ్ యాదవ్,చాతవేణి మహేష్, చిలుముల కిష్టయ్య,రామంచ పర్శరాములు,మాంకాల పొచమళ్ళ,మొగిలి తిరుపతి, మాతంగి చంద్ర శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఫుడ్ పాయిజన్



- 8 మంది చిన్నారులకు అస్వస్థత
- ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చిన్నారులు
- నిలకడగా చిన్నారుల ఆరోగ్యం

**నేటి సాక్షి నవంబర్ 20 పాములపాడు :** అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తిన్న 8 మంది చిన్నారులకు తీవ్రస్వస్థకు గురైన ఘటన మండలంలోని, మిట్టకందాల గ్రామంలో బుధవారం కలకలం రేపింది. రోజువారి వలె గ్రామంలోని, అంగన్వాడీ కేంద్రం-3 లో మధ్యాహ్నం భోజనం కింద చిన్నారులకు ఆకుకూర పప్పు, అన్నం, కోడిగుడ్డు పెట్టారు. కొద్దిసేపటి తర్వాత ఇంటికి వెళ్లిన చిన్నారులకు వాంతులు, విరేచనాలుతో తీవ్ర అస్వస్థకు గురయ్యారు. అస్వస్థకు గురైన చిన్నారులు రితిక, రిసి, నిక్షిత్ కుమార్, వసుంధర, చైతన్యకుమార్, అలేఖ్య, సంధ్య, చార్లెస్ రాజు, ఉన్నారు. అస్వస్థతకు గురైన చిన్నారులను తల్లిదండ్రులు ఆశ వర్కర్ సహాయంతో ఆ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం దగ్గరికి తీసుకెల్లి అక్కడ నుండి పాములపాడు పిహెచ్సికి తరలించారు. చిన్నారులకు తీవ్ర అస్వస్థతగా ఉండడంతో అక్కడి నుండి ఆత్మకూరులోని వామిక పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఒకరి పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో నందికొట్కూరులో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. చిన్నారులకు అందించిన ఆహారంలో ఫుడ్ పాయిజన్ అయిన ఘటనపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందజేసిన ఆహారం ఎలా కలుషితమైందని దానిపై చిన్నారుల తల్లిదండ్రులు సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. మా పిల్లల ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యానికి అయినటువంటి డబ్బులు ఎవరు భరిస్తారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ లు- ఖాశీం వలి, వెంకటరాముడు లు మిట్టకందాల గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని చేరుకొని ఆహారం, గుడ్లు, పాల ప్యాకెట్లను సేకరించి, వాటి నమూనాలను ల్యాబ్ కు పంపించి తదుపరి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండల అధికారులు తహాసిల్దార్- జి.సుభద్రమ్మ ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్, ఎస్సై- కె.సురేష్ బాబు, నందికొట్కూరు సిడిపిఓ-మంగవల్లి, పాములపాడు మెడికల్ ఆఫీసర్ ఇ.వి.నాగలక్ష్మి దేవి, నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, హెల్త్ సూపర్వైజర్లు మల్లికార్జున, మద్దయ్య, తదితరులు చేరుకొని అంగన్వాడి వర్కర్ అరుణమ్మ నుండి వివరాలను సేకరించారు. చిన్నారుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

# రాష్ట్ర డీజీపీ అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా విస్తృత క్రైమ్ రివ్యూ





**నేటి సాక్షి మహబూబాబాద్ (భూక్యా రవి నాయక్) నవంబర్ 20 :** రాష్ట్ర పోలీసు విభాగం మొత్తం ఒకే వేదికపైకి చేరినట్లుగారాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి గారి నేతృత్వంలో ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ రూపంలో జరిగిన 2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన నేర పరిస్థితులపై రాష్ట్ర స్థాయి భారీ క్రైమ్ రివ్యూ సమీక్ష అత్యంత విస్తృతంగా, వివరాలుగా సాగింది.ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రతీ జిల్లా నుంచి కీలక నేర గణాంకాలు, నేర పట్టణాల పెరుగుదల%-%తగ్గుదల వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, ముఖ్య విచారణల పురోగతి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై చేపడుతున్న ప్రత్యేక ఆపరేషన్లు, అక్రమ రవాణా, జూదాలు, గంజాయి-మాదక ద్రవ్యాల నిర్మూలన చర్యలు వంటి అనేక అంశాలను లోతుగా చర్చించారు.అంతేకాదుమహిళలు, బాలికలు, శిశువుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, సోషల్ మీడియా దుర్వినియోగం పై చర్యలు, శాంతి భద్రతపై ప్రభావం చూపే పరిణామాలు వంటి అంశాలను డీజీపీ గారు ప్రత్యేకంగా ఫోకస్ చేశారు.

## మహబూబాబాద్ జిల్లా ప్రాతినిధ్యం

జిల్లా తరఫున పాల్గొన్న ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా నేర ధోరణుల తతంగం, గత నెలలతో పోల్చిన నేర గణాంకాల మార్పులు, పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు, ముఖ్యమైన హత్యలు, ఆత్మహత్యలు, దాడులు, ఎస్సీ/ఎస్టీ కేసులు, సైబర్ ఫిర్యాదులపై జరుగుతున్న దర్యాప్తు పురోగతి, పరిధిలో నిర్వహిస్తున్న ఓపెన్ హౌస్‌లు, శాంతి కమిటీ సమావేశాలు, ఇంటెన్సివ్ ప్యాట్రోలింగ్, సర్వైలెన్స్ వ్యవస్థ బలోపేతం, మద్యం-గంజాయి-అక్రమ రవాణాను నిలువరించే చర్యలు వంటి అంశాలను వివరంగా డీజీపీ గారికి సమర్పించారు.

## డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాలు

డీజీపీ గారు సమావేశంలో మాట్లాడుతూ "ప్రతీ కేసు దర్యాప్తులో నాణ్యత అత్యంత కీలకం. ప్రజలకు స్పీడీ జస్టిస్ అందించడంలో ఒక్క కేసు కూడా నిర్లక్ష్యం తట్టుకోలేము. జిల్లా స్థాయిలో పోలీస్ యంత్రాంగం మరింత చురుకుగా, సమర్థవంతంగా, పారదర్శకంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు. అలాగే నేరాల నివారణకు ఆధునిక సాంకేతిక పద్ధతుల వినియోగం, ఫిర్యాదులపై వేగవంతమైన స్పందన, మహిళల రక్షణకు స్పెషల్ డివిజన్ల పనితీరును ఇంకా బలోపేతం చేయాలని సూచించారు.

## జిల్లా ఎస్పీ కేకన్ స్పందన

జిల్లా నేర పరిస్థితులపై మాట్లాడిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ "ప్రజల రక్షణ విషయంలో రాజీ లేదు. జిల్లాలో నేరాలను పూర్తిగా అదుపులో ఉంచే దిశగా రోజువారీ పర్యవేక్షణ, ప్రత్యేక డ్రైవ్‌లు, ఇంటెన్సివ్ ఇన్ఫో కలెక్షన్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాం. నేరాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు నిరంతరంగా కొనసాగుతున్నాయి" అని తెలిపారు.

## జిల్లా బృందం హాజరు

ఈ రాష్ట్ర క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు వెర్టికల్ డీఎస్పీ మోహన్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ ఉపేందర్, అదే విధంగా జిల్లా పోలీసు శాఖ నుంచి పలువురు అధికారులు పాల్గొన్నారు.


# జిల్లా స్థాయి ఇన్నోవేషన్ మేళా...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** సిరిసిల్లలో జరిగిన జిల్లా స్థాయి ఇన్నోవేషన్ మేళాలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జోగాపూర్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బొల్లం శ్రీవిన్ ప్రథమ బహుమతి సాధించి 3000 రూపాయల నగదుతో పాటు జ్ఞాపిక, ప్రశంస పత్రం అందుకున్నాడు. గైడ్ టీచర్ మేడికాల అంజయ్య నేతృత్వంలో శ్రీ విన్ sustainable grain separation device for small farmers in rural areas అనే యంత్రాన్ని తయారుచేసి ప్రదర్శించినందుకుగాను ఉన్నత పాఠశాలల విభాగంలో Sustainable Agriculture (సుస్థిర వ్యవసాయం) అనే ఉప అంశంలో ఈ బహుమతి లభించింది. గైడ్ టీచర్ అంజయ్య మాట్లాడుతూ "ఈ యంత్రం ద్వారా వరి లేదా గోధుమ పంట నుండి వడ్లు, గోదుమలు సులువుగా వేరు చేయవచ్చు. హార్వెస్టర్ ఖర్చులు ఎక్కువగా ఉన్న ఈ రోజుల్లో ఈ యంత్రం ద్వారా తేలికగా మరియు చాలా తక్కువ ఖర్చుతో పంటలను కుప్ప నూర్చవచ్చు" అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లావణ్య, ఉపాధ్యాయులు మహేష్, జావిద్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నరసయ్య విద్యార్థిని ,గైడ్ టీచర్ ను అభినందించారు.

# వీరాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**నేటి సాక్షి, బేజ్జంకి:** బెజ్జంకి మండలంలోని వీరాపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన, పేదల గృహ కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 12 మంది లబ్ధిదారులకు రూ.3,74,300 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ జెల్ల ప్రభాకర్,సుధీర్ రావు, మిట్టపల్లి చెన్నారెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైర సంతోష్,స ఏఎంసీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత శాఖాధికారులు హాజరయ్యారు.

# మిట్టకందల అంగన్వాడీ కేంద్రంలో ఫుడ్ పాయిజన్

**8 మంది చిన్నారులకు అస్వస్థత- పరామర్శించిన టీడీపీ నాయకులు**



**నేటి సాక్షి నవంబర్ 20 పాములపాడు :**పాములపాడు మండలం మిట్టకందాల గ్రామంలోని అంగనివాడి కేంద్రం నందుగల పిల్లలకు ఫూడ్ పాయిజన్ అయినది అని తెలుసుకున్న గౌరవ ఎమ్మెల్యే గిత్త జయసూర్య వెంటనే అధికారులకు మరియు నియోజకవర్గ నాయకులకు సూచిస్తూ పిల్లల యోగక్షేమాలు వెంటనే తెలియచేయాలనీ అలాగే పరామర్శించవలసిందిగా కోరుతూ, దీనికి కారణాలు తెలుసుకోవలసిందిగా అధికారులకు ఆదేశించడమైనది. తధానతరం అధికారులు, నాయకులు వాంతులు మోషన్స్ కావడం వల్ల తల్లి తండ్రులు వెనువెంటనే ఆత్మకూరు లోని ప్రభుత్వ హాస్పిటల్ నందు నలుగురు పిల్లలను మరియు వామిక పిల్లల హాస్పిటల్ నందు ముగ్గురు పిల్లలను, నందికొట్కూరు లోని అనసూయ హాస్పిటల్ నందు ఒకరిని, పిల్లలను కలిసి వారి ఆరోగ్య క్షేమాలను డాక్టర్ల ద్వారా తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించిన సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి , మండల కన్వీనర్ రవీంద్ర రెడ్డి.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, మిట్టకందల హరి ప్రసాద్, సురేష్, కొత్తపల్లి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, కో క్లస్టర్ అమర్నాథ్,కరీం బాష తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శుక్రవారం
21 నవంబర్ 2025

# జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ

- గన్నేరువరం జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మోదీ కానుక ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం అభినం దనీయమన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు సైతం బండి సంజయ్ తన జీతం డబ్బుల నుండి 15 లక్షలు చెలించిన విషయం అందరికి తెలుసు అని అన్నారు. పేదరిక విద్యార్థిగా ప్రస్థానం ప్రారంభించిన సంజయ్ కుమార్ కేంద్రమంత్రి స్థాయికి ఎదగడాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టు కున్నట్లు తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలో సైకిల్ను పంపిణీ చేయనన్నట్లు తెలిపారు.



ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్ కుమార్ కు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాల న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో కె. రామయ్య, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మానకొండూర్ నియోజవర్గ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మండల నాయకులు ఏలేటి చంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు గుండ్రెడ్డి మల్లారెడ్డి, విలాసాగరం రామచంద్రం, అటికం రామచంద్రం గౌడ్, మునిగంటి సత్తయ్య, పుల్లెల జగన్మోహన్, పుల్లెల రాము, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయాలి

. ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం నవంబర్ 20 :** చిన్నారులలోఅంతర్గతకంగా దాగి ఉన్న ప్రతిభను అంగన్వాడీ కార్యకర్తలు వెలికి తీయాలని ఐసిడిఎస్ రాయల్ చెరువు సెక్టార్ సూపర్వైజర్ రేవతి అన్నారు. గురువారం రాయల్ చెరువు సెక్టార్ పరిధిలోని కుప్పం బాదురు మెత్త కుప్పం అనుపల్లి ఉన్నత పాఠశాలలో భేటీ బచావో-బేటి పడావో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పోక్సో చట్టంపై, పిల్లల అక్రమ రవాణాపై వివాహాలు, బాల్య వివాహాలలో పాల్పడితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వ్యాసరచన పోటీ

రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని....



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నవంబర్ 26న గ్రంథాలయ రీడర్స్ కురాజ్యాంగం- ఎదుర్కొంటున్న సవాళ్లు, అనే అంశంపై గురువారం సామాజికవేత్త డాక్టర్ రాజు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల డాక్టర్ మువ్వా రామారావు ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన నెహ్రూ ఆలోచన విధానం శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని, అందులో గెలుపొందిన వారికి, రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే వ్యాసరచనలో గెలుపొందిన వారికి ఈ నెల 26వ తేదీన బహుమతుల ప్రధానం కార్యక్రమం గ్రంథాలయం పైన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంట కందుకూరి సుదర్శన్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# చిన్నారులను పరామర్శించిన వైసీపీ నాయకులు

అంగన్వాడీ పిల్లలు పాలు తాగి అస్వస్థతకు గురైన ..



**నేటి సాక్షి నవంబర్ 20 పాములపాడు :** మిట్టకందాల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ నెంబర్ 3 నందు నిన్నటి రోజున ఉదయం స్కూలు నందు పిల్లలకు ఇచ్చిన కోడిగుడ్డు పాలు తాగిన పిల్లలు యదావిదిగా స్కూలు వదిలిన తరవాత ఇంటికి చేరుకున్నారు.. ఆ సెంటర్ లో భోజనం తిన్న పిల్లలకు రాత్రి నుంచి 8 మంది చిన్నారులకు వాంతులు విరేచనాల తో అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఆత్మకూరు ప్రభుత్వ సిహెచ్ సి హాస్పిటల్‌కి ముగ్గురు తరలించారు. పిల్లలను ప్రైవేట్ ఆసుపత్రికి నలుగురు పిల్లలను, నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఒకరిని తీసికెల్లారు..వారి ఆరోగ్య పరిస్థితి గురించి నందికొట్కూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి డాక్టర్ దారాసుదీర్ మరియు వైసిపి రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డిసిద్దార్థరెడ్డి మండల నాయకులకు ఫోన్‌చేసి వారి పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.. పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని వారికి తెలుపడం అయినది. అస్వత్థకు గురిఅయిన పిల్లలను ఈ రోజు హాస్పటల్ కి వెళ్లి పరామర్శించిన వైసిపి మండల నాయకులు మరియు గ్రామ నాయకులు యుగందర్ రెడ్డి వెంకటేష్ ,కో ఆప్షన్ ముత్తుజావలి, శివలింగం,గోపాల్, దర్గయ్య,శివ వైసిపి నాయకులు పాల్గొన్నారు..

# పశువైద్య కళాశాలలో రక్తదాన శిబిరం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ లో గురువారం రక్తదాన శిబిరం జరిగింది. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల, మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల సంయుక్తంగా కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఉదయం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో కళాశాలలోని బోధన ,బోధనేతర, ఔట్ సోర్సింగ్ సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**రక్తదానం-ప్రాణదానం: దాసరి శ్రీనివాస్**

కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం కు ముందుకు రావాలని, మీరు ఇచ్చిన రక్తం రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు, చికిత్స నిమిత్తం రోగులకు ఎంతో అవసరం అవుతుందని, ఇలా దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సమయాల్లో కూడా రక్తదానం చేయడం అలవాటుగా చేసుకుంటే, ఎంతోమంది ప్రాణాలను కాపాడడానికి దోహదపడుతుందని, రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లేట్స్, తెల్ల , ఎర్ర రక్త కణాలు అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలుపుతూ రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు వచ్చిన కళాశాల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఇన్చార్జ్ ఎం. శ్రీనివాస్, ఎం.స్రవంతి లతో పాటు పశువైద్య చికిత్సలయ హెడ్. డాక్టర్ నాగరాజు, గైనకాలజీ హెడ్. డాక్టర్ సునీల్ ఆనంద్, డాక్టర్ గోపాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ శ్రీకాంత్,సురేష్, ప్రియాంకా, మోహితశ్రీ, శశాంక్, వెంకటేష్, కళాశాల బోధన, బోధనేతర, ఔట్ సోర్సింగ్ సిబ్బంది మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతినెల 80కోట్ల మంది పేద ప్రజలకు 5కిలోల ఉచిత బియ్యాం

- ప్రతినెల 80కోట్ల మంది పేద ప్రజలకు 5కిలోల ఉచిత బియ్యాన్ని అందిస్తున్నాం
- భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించిన : కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఆహార భద్రతలో భాగంగా దేశంలోని 80కోట్ల మంది పేద ప్రజలకు ప్రతినెల 5 కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయాన్ని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డిలతో కలసి కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, కోవిడ్ మహా విపత్తులో ఏ ఒక్కరూ ఆకలితో చనిపోకూడదన్న ఉద్దేశంతో ఆహార భద్రత కింద పేదలందరికి 5కిలోల చొప్పున 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నామని, ఇది 2030 వరకు ఇది కొనసాగించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పేదలకు ప్రతినెల 5కిలోల బియ్యం ఇవ్వటం లేదని అన్నారు. ఆస్ట్రేలియా, జర్మనీ యూరోపియన్ దేశాలలో సైతం ఇలాంటి పద్ధతి లేదని, భారత ప్రజా పంపిణీ వ్యవస్థను చూసి ఇతర దేశాలు ఆశ్చర్యపోతున్నాయని, ప్రపంచంలోనే భారత ఆహార భద్రత పథకం మోడల్ గా తీసుకురావడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు సైతం ఇటీవల నివేదికలో భారత దేశంలో అత్యంత ఎక్కువ మందికి ఆహార భద్రత కింద ఉచిత ఆహారం పంపిణీ చేస్తున్న విషయాన్ని పేర్కొన్నట్లు వెల్లడించారు. ధాన్యం సేకరణ పై కేంద్ర మంత్రి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వ్యాప్తంగా రెండు కోట్ల50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నామని, ప్రస్తుతం 915 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం దేశంలో ఉందని, తెలంగాణతో కలిపి 2023-24 సంవత్సరంలో 2.25 లక్షల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. ప్రతినెల తెలంగాణకు 1.11 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను కేటాయిస్తున్నామని, 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3370 మెట్రిక్ టన్నుల గోధుమలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆహార భద్రత వ్యవస్థను పటిష్టం చేసేందుకు రేషన్ కార్డులన్నిటిని డిజిటలైట్ చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా ధాన్యం ఉత్పత్తి, ధాన్యం సేకరణలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని, ప్రస్తుతం నూతనంగా ప్రారంభించిన ఎఫ్ సిఐ డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఉన్న గోదాంలో 62వేల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందని, ప్రభుత్వం భూమి ఇస్తే మరో ఎఫ్సిఐ గోదామును నల్గొండ జిల్లాలో ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. 2014-15 నుండి తెలంగాణలో ధాన్యం సేకరణను 600% పెంచినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ ద్రవ్యవల్బణంతో బాధపడుతున్నాయని, ఇండియాలో కేవలం.25 శాతం మాత్రమే ఉందని, పి యం సూర్య ఘర్ ముక్త్ బిజిలి పథకం కింద 20175 ఇండ్లకు 20 వేల కోట్లరాయితీ తో పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు వరి వైపే కాకుండా ఆయిల్ సీడ్స్ ,వాణిజ్య పంటలు పండించాలని కోరారు. కోవిడ్ సమయంలో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన సబ్సిడీ రూ.343 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. అలాగే సిఎంఆర్ డెలివరీకి సంబంధించి 10 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 1400 కోట్ల రూపాయల మంజూరుకు సరైన రికార్డులు సమర్పిస్తే పరిశీలించి వాటిని కూడా మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి 2024-25 సంవత్సరానికి సంబంధించి బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని పెంచాలని, పదేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 1400 కోట్ల రూపాయలను సీఎంఆర్ బకాయిలు చెల్లించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి సబ్సిడీ రూ.343 కోట్ల వెంటనే విడుదల చేయాలని, 2024-25 ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ కాలపరిమితిని 60 రోజులు పెంచాలని, 24 -25 సంబంధించి యసంగి 120 రోజులకు పెంచాలని, తెలంగాణకు అదనపు రేక్ ల సౌకర్యాన్ని కల్పించాలని, దీనివల్ల రైసు మూమెంట్ కు సులభం అవుతుందని, 2025-26 కు సంబంధించి ధాన్యం సేకరణ టార్గెట్ ను 80 లక్షల మెట్రిక్ టన్నుల నుండి పెంచాలని, ప్రస్తుత ఎఫ్సిఐ గోదాంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం వరకు పెంచాలని కోరారు. దేశంలో తెలంగాణ ఖరీఫ్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, 80 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్నదని, ఇదివరకే 29 వేల కోట్ల రూపాయలను ధాన్యం కొనుగోలుపై ఖర్చు చేయడం జరిగిందని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలో 8800 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఆహార భద్రత కింద ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్నబియాన్ని ఇస్తున్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, నల్లగొండ జిల్లా బత్తాయి పంటకు ప్రసిద్ధి చెందిందని, అందువల్ల జిల్లాలో 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన బత్తాయి కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, ధాన్యానికి సంబంధించి ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్యంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, భారత ఆహార సంస్థ ఈ డి.వనిత శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, భారత ఆహార సంస్థ జిల్లా మేనేజర్ రాజు, ఎఫ్సిఐ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
21 నవంబర్ 2025


# నిరంతర సాధనకు పుస్తక పఠనం ఏకైక మార్గం



- గ్రంథాలయాలు జీవన వికాసం సామాజిక పురోగతికి సోపానాలు
- ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ప్రజల జీవన వికాసం సమాజిక పురోగతికి గ్రంథాలయాలు సోపానాలుగా నిలుస్తాయని, గ్రంథాలయ విశిష్టతను నేటి తరానికి చాటి చెప్పి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేసేందుకు కృషి చేయాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాల సందర్భంగా స్థానిక ఆఫీసర్ క్లబ్ గ్రంథాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ: భారత దేశ గ్రంథాలయ ఉద్యమ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం రోజున జాతీయ గ్రంథాలయ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆధునిక దేవాలయాలైన గ్రంథాలయాల అవశ్యకతను నేటి తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ-బుక్స్, ఆడియో బుక్స్ వంటివి ప్రజలకు అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరూ కంప్యూటర్, మొబైల్స్, ల్యాప్టాప్ వంటి అధునాతన పరికరాల ద్వారా కావాల్సిన సమాచారాన్ని పొందగలుగుతున్నప్పటికి గ్రంథాల ద్వారా అందే సమాచారానికి మించినది లేదన్నారు. పుస్తక పఠనం మేదో వికాసానికి దోహదపడుతుందన్నారు. కంప్యూటర్ పఠనం ద్వారా నేత్రాలు త్వరగా దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. పుస్తక పఠనం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. పుస్తక పఠనం ద్వారా పొందే విజ్ఞానం, సమాచారం ఎల్లపుడు గుర్తు ఉండిపోతుందన్నారు. పుస్తక పఠనం నిరంతర అధ్యాయనం వంటిందని, గ్రంథాలయ అవశ్యకతను నేటి తరానికి చాటిచెప్పెందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కోనేందుకు ఉ పయోగపడే పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచి విద్యార్థులను గ్రంథాలయాల వైపు ఆకర్షించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రంథాలయ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి



- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్
- అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రేవంత్,సంబంధిత జిల్లా అధికారులు

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ**

గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహిం చాలనుకుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు. పాత పద్ధతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉ ంటుందని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని అన్నారు. ఎంసిసి ఉ ల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు కలెక్టర్లు సన్నద్ధంగా ఉ ండాలని, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర డి.జీ.పి. బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీలకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, సంబంధిత జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోసాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడి అరెస్టు






- అమాయక ప్రజలే టార్గెట్...తక్కువ ధరకు బంగారం...
- నకిలీ బంగారంతో మోసాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడి అరెస్టు
- విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన డిఎస్పీ రాజశేఖర్ రాజు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నకిలీ బంగారంతో మోసాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడిని అరెస్టు చేసిన మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు. ప్రధాన నిందితుడు అరెస్టు, ముగ్గురు నిందితులు పరారీ. గురువారం డిఎస్పీ రాజశేఖర్ రాజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో సీసీఎస్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నకిలీ బంగారంతో మోసాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను టార్గెట్ చేస్తున్న ప్రధాన నిందితుడు గోవిందప్ప తండ్రి నాగప్ప, వయస్సు 40, కోరచరహల్లి, హురులికలు, కుడ్లిగి, బళ్ళారి జిల్లా, కర్ణాటక జిల్లాగా పేర్కొన్నారు. పరారీలో ఉన్న నిందితులు మహేష్, లోహిత్, నాగప్ప, ప్రసన్న గంగప్ప సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో, వివిధ ప్రాంతాలకు తిరుగుతూ అమాయక ప్రజలను గుర్తించి వారికి పరిచయస్తుడుగా మాట్లాడేవారు. ప్రస్తుతం బంగారం ధర ఎక్కువ ఉండటంతో తక్కువ ధరకే ఇస్తానని నమ్మించి మోసం చేసి సులభంగా డబ్బులు సంపాదిస్తున్నారు. మే నెల మొదటి వారంలో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల టౌన్ కు చెందిన కారపు శ్యామ్ సుందర్, అతని స్నేహితుడు పిడుగురాళ్ల కు పోయి తిరిగి వారు సొంత వూరు కోరుట్ల కు వెళ్ళే క్రమంలో మిర్యాలగూడ లోని ఉషా రాణి హోటల్ వద్ద అమాయకుడైన ఫిర్యాదుదారుడితో మాట మాట కలిపి అతని ఫోన్ నెంబర్ తీసుకొని, మాయా మాటలు చెప్పి, తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తాను అని కర్నాటక రాష్ట్రం లోని హొస్ పేట్ దగ్గరలోని బనికల్ కు పిలిపించి నమూనా గా నకిలీ బంగారు కుండలో నుండి రెండు నిజమైన బంగారు బిల్లలను ఇచ్చి,తర్వాత మే నెల మూడవ వారంలో తిరిగి మిర్యాలగూడ లోని ఉషారాణి హోటల్ దగ్గరకు వచ్చి, బాధితుడిని మోసం చేసి నకిలీ బంగారాన్ని ఇచ్చి, తీవ్ర భయభ్రాంతులకు గురిచేసి బెదిరించి శ్యామ్ సుందర్ దగ్గర నుండి రూ. 12లక్షల గుంజుకొని టాటా టీఆగో కార్ నెంబర్ కె ఏ 35-%@%-0914 లో వెళ్ళిపోయినారు. ఇట్టి విషయంపై ఫిర్యాదుదారుడు పిర్యాదు చేయగా మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. పట్టణంలోని నార్కెట్ పల్లి- అద్దంకి ప్రధాన రహదారిపై శ్రీ కృష్ణపట్నం హోటల్ అవతల రోడ్ వద్ద వాహనా తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన కర్నాటక రిజిస్ట్రేషన్ కలిగిన గ్రే కలర్ గల టాటా టీఆగో కారును ఆపి విచారించగా, నకిలీ బంగారంతో అమాయక ప్రజలను మోసాగిస్తున్న గోవిందప్ప తండ్రి నాగప్ప, బళ్లారి జిల్లా, కర్ణాటక స్టేట్ గా గుర్తించి, పట్టుబడి చేసి, రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసును చేదించిన డిఎస్పీ రాజ శేఖర్ రాజు ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎం.జితేందర్ రెడ్డి, చంద్రశేకర్ రెడ్డి, మిర్యాలగూడ టూ టౌన్ సీఐ సోమనర్సయ్య, ఎస్సైలు బి. రాంబాబు, సిసిఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధన గిరి, పుష్పగిరి, కానిస్టేబుల్ వెంకట్, మహేష్ సాయి, ఎండి. రామకృష్ణ, జి. లక్ష్మయ్య, ఎన్. రాజశేఖర్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పవార్, అభినందించారని పేర్కొన్నారు. ఈ విధంగా ఎవరైనా మోస పోయినట్లు అయితే ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలిపారు. నల్లగొండ జిల్లా క్రైమ్ పోలీసుస్టేషన్ 8712670162, 8712670163 నెంబర్లకు సంప్రదించవలసిందిగా సూచించారు.

# సొంత నిధులతో బోర్ పంపు ఏర్పాటు

**పామెన రాములు**



**రంగారెడ్డి జిల్లా నేటి సాక్షి చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామం 1వ వార్డులో సాటర్ , 4వ వార్డుల్లో నీటి సమస్యను అధిగమించేందుకు గ్రామస్థుడు పామెన రాములు స్వంత నిధులతో బోర్‌పంపు ఏర్పాటు చేశారు.గ్రామంలో సాగుతున్న నీటి కొరతను గమనించిన రాములు ముందడుగు వేయడంతో గ్రామ పెద్దల సమక్షంలో బోర్‌పంపు ప్రారంభ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పామెన రాములు మాట్లాడుతూ:-గ్రామ ప్రజలకు తోడుగా నిలబడి,గ్రామాభివృద్ధికై నా వంతు సాయం ఎల్లప్పుడూ అందిస్తాను.అవసరమైన చోట సేవ చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను అని తెలిపారు.గ్రామస్థులు స్పందిస్తూ-మా వార్డుల్లో చాలా కాలంగా నీటి సమస్య కొనసాగుతోంది. ప్రభుత్వ పరిష్కారం ఆలస్యమవుతున్న వేళ పామెన రాములు స్వంత నిధులతో బోర్‌పంపు ఏర్పాటు చేయడం మాకు ఎంతో ఉపయుక్తంగా మారింది అని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాను అని ప్రజలకు చెప్పారు ఈ కార్యక్రమంలో పమేనా రాములు,హరికృష్ణ లాకెట్ రాజు , షాకీర్ లక్ష్మయ్య,రమేష్ బాలు జంగా శ్రీకాంత్ గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయి అని గ్రామస్తులు అభినందించారు

# కార్తీక దీపోత్సవం, మహా కర్పూర హారతి కార్యక్రమంలో పాల్గొన్న...

**గాదె మధుసూదన రెడ్డి**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం) :** పిట్టలవానిపాలెం మండల కేంద్రం,కొత్తపేట నందు వేంచేసి ఉన్న శ్రీశ్రీ పోతురాజు తాత సన్నిధి నందు కార్తీక మాసం చివరి రోజున ఏర్పాటు చేసిన లక్ష దీపోత్సవం మరియు మహా కర్పూర హారతి కార్యక్రమమునకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూధన రెడ్డివిచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తొలి దీపాన్ని మరియు మహా కర్పూర జ్యోతిని వెలిగించారు. ఆయన వెంట గోవతోటి విజయ్,కుంచల వీరరాఘవరెడ్డి,పులుగు చినవీర రాఘవరెడ్డి,డేగల రవి రెడ్డి,అలవల అశోక్ రెడ్డి, పులి నాగేశ్వరరావు,పులుగు సుబ్బారెడ్డి,పులి సాయి శ్రీధర్ రెడ్డి,కుంచెల కిరణ్ కుమార్ రెడ్డి,పులి దినేష్ రెడ్డి,బాల శివకృష్ణారెడ్డి,గాదె యువసేన, గ్రామ పెద్దలు,మహిళలు మరియు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) నవంబర్ 20 :** తిరుపతి రూరల్ మండలం కూపు చంద్రపేట గ్రామంలో గురువారం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు కలసికట్టుగా రామాలయం వద్ద అయ్యప్పకు పడిపూజ చేశారు. ఆలయం వద్ద పెద్ద ఎత్తున అయ్యప్ప మాల దారుణ చేసిన భక్తులు భజనలు చేసి స్వామిని కీర్తించారు. అనంతరం ఆలయం వద్ద సామూహికంగా భక్తులు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రాపురం మండలం సి.రామాపురంకు చెందిన ఉదయ్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడి పూజ మహోత్సవం కన్నుల పండువుగా సాగింది. స్వామియే.. శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణలతో కేసీపేట గ్రామం మార్మోగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, పిల్లలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# 25 న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

- దారి మైసమ్మ గుడిలను కుల్చిన వారిపై కేసులు నమ్మెదు చేయాలి
- రామగుండంలో బుల్డోజర్ లో పాలన సాగుతుంది
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల దుకణాల కుల్చి వారి జీవితాలను రోడ్డును పడేసారు.దారి మైసమ్మ గుడులను కుల్చి ప్రజల మనోభావాలను దెబ్బతీసారు.గత రెండేళ్లుగా రామగుండం లో బుల్డోజర్ పాలన సాగుతుంది... సింగరేణి నిర్మాణం చేస్తున్న నూతన వ్యాపార సముదాయాలు కుల్చివేత గురైన చిరు వ్యాపారులకు ఉచితంగాఅందించాలని, అదే విధంగా దారి మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కేసులు నమ్మెదు చేయాలని దినికి పూర్తి బాధ్యులైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఈ నేల 25 వ తేదినా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని రామగుండం మాజీ ఎమ్మెల్యే మాజీ కోరుకంటి చందర్ హెచ్చరించారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుడ్లను ఎవరు కూల్చారు.ఖచ్చితమైన ప్రకటన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందని అన్నారు.ఈ ఘటనపై ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక చౌరస్తా, గాంధీ నగర్ ఎన్టీసీసీ ఏరియాలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న దుకాణాలు చిరు వ్యాపారులకు ఉచితంగా అప్పగించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు ఎన్నో ఎళ్లుగా ఇక్కడ దుకణాలు పెట్టునుని జీవిస్తున్నారని కుల్చివేతలతో అర్ధికంగా నష్టపోయారని వారికి నష్ట పరిహారం అందించాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా 46 మైసమ్మ గుడులను కల్చివేసినా బాధ్యులపై కేసులు నమ్మెదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైసమ్మ గుడుల నిర్మాణం చేపడుతున్న వారు గుడులను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ అధికారులతో లీఖీత పూర్వకంగా రాసి ఇవ్వాలని అన్నారు. హిందుత్వ భావజాలంతో ముడిపడి ఉన్న మైసమ్మ దేవాలయాలు ఇబ్బందులు కలిగితే అల్లర్లు గొడువలు జరిగే అవకాశం ఉందన్నారు. చిరు వ్యాపారులకు సింగరేణి దుకణాల సముదాయంలో ఉచితంగా దుకణాలు అందించాలని, దారి మైసమ్మ గుడులను కుల్చివేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేపడుతున్నట్లు చెప్పారు.రామగుండం నియోజకవర్గం లోని చిరు వ్యాపారులకు అందరికీ అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు.ఈ విలేఖరుల సమావేశం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, బోడ్డు రవీందర్ ,కల్వచర్ల కృషవేణీ, గాధం విజయ, బాదె అంజలి, జనగామ కవిత సరోజిని, మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి, అచ్చే వేణు, జక్కుల తిరుపతి, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, బుర్రి వెంకటేష్ ,దొమ్మేటి వాసు, ఆర్నపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, యాసర్ల తిమ్మెతి, కిరన్ జీ చింటూ బచ్చాల రాములు, ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుర్రం పద్మ, శాంత,లక్ష్మి కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో కనీస వసతుల కోసం బిజెపి నిరసన




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** బిజేపి పార్టీ జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో జనగామ స్మశాన వాటిక వద్ద ప్రజలకి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇటీవలి కాలంలో అంతిమ యాత్ర అనంతరం స్మశాన వాటిక వద్ద దహన కార్యక్రమాలకు విచ్చేసిన ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు, కనీస వసతులు లేకపోవడంతో రామగుండం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గుర్తించి సమస్య పరిష్కారానికి బిజెపి జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ముందడుగు వేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొన్నారు.సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ. స్మశాన వాటికలో నీటి సదుపాయం, లైటింగ్ వ్యవస్థ, స్నానపు గదులు, మంచినీటి సౌకర్యం మరియు రోడ్డు వసతులు వెంటనే కల్పించాలి అని కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. గతంలో రామగుండం కార్పొరేషన్‌లో ఒక రూపాయికి దహన కార్యక్రమాలు చేయబడేవి, అయితే ఇప్పుడు ఆ సేవను నిలిపివేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందని ఆమె పేర్కొన్నారు. కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకున్న రామగుండం ఎమ్మెల్యే ప్రజల ప్రాథమిక సమస్యలపై దృష్టి పెట్టి, ముఖ్యంగా స్మశాన వాటికలో అవసరమైన అన్ని వసతులు వెంటనే ఏర్పాటు చేయాలని సంధ్యారాణి కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, ఊరగొండ అపర్ణ,బోడకుంటి సుభాష్, పిడుగు కృష్ణ, గోగుల రవీందర్ రెడ్డి,సిలువేరి అంజి,కోడూరు రమేష్,మచ్చ విశ్వాస్,పాకాల నరసింహారెడ్డి, ఇరుగురాల శివకుమార్,ఈదునూరి చిరంజీవి,మామిడి వీరేశం, గంగరాజు,దండు పవన్ సాయి,జక్కుల పద్మ, జక్కుల ప్రవీణ్,ఏరుకొండ తిరుపతి,బియ్యాల మహేందర్,బంగారి సునీల్,మాడ ప్రభాకర్ రెడ్డి,ఇప్ప నరసింహులు,బుంగ మహేష్,అందే రాజకుమార్ చారి,రఘు, సురేష్, ఆర్ కుటి రమాకాంత్,తిరుపతి, పల్లికొండ సాగర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమస్యలపై పోలీస్ కళాబృందం అవగాహన

- మోహన్‌రావుపేటలో పోలీసుల ప్రజాభిముఖ కార్యక్రమం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామంలో గురువారం పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. గ్రామానికి చేరుకున్న కళాబృందం సభ్యులు సైబర్ మోసాలు, గంజాయి సమస్య, మూఢనమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు వంటి అంశాలపై నాటికల రూపంలో ప్రజల్లో చైతన్యం పెంచారు.



## సీసీ కెమెరాలు-గ్రామ భద్రతకు కళ్లంటూ

ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ 'ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. తెలియని లింకులు, మాయ మాటలు నమ్మి మోసపోవద్దని.. ఎవరైనా మోసపోతే వెంటనే 1930కి కాల్ చేయాలని సూచించారు. అన్ని




గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇవి నేరాల నిరోధానికి పెద్ద ఉపయోగం అవుతాయని చెప్పారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత విద్యాభ్యాసం వైపు ప్రోత్సహించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు-మూఢనమ్మకాలపై హెచ్చరికలు తాగి వాహనం నడపడం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకమని ఎస్ఐ స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని గుర్తుచేశారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చిన్నచిన్న గొడవలతో జీవితం నాశనం చేసుకోకూడదని సూచించారు. మంత్రాలు-తంత్రాలు, మూఢనమ్మకాలు నమ్మి మోసపోవద్దని, ఏ సమస్య అయినా స్థానిక పోలీస్ స్టేషన్ లేదా 100 నెంబర్‌కు తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పరిసమాప్తి



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు ) :** జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ముగిశాయి. ముగింపు సమావేశాన్ని అడిషనల్ కలెక్టర్ బి రాజా గౌడ్ జ్యోతి ప్రజ్వలనాతో ప్రారంభించారు. వారం రోజులుగా జరిగిన వివిధ పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో పఠన అలవాటు పెంపొందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాము,గ్రంథాలయ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత



**నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్):** గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించి, కొనుగోళ్లను వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత అన్నారు. మండలం లోని గుల్లకోట, ఎండపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. తూకం విధానం, కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం ఎంత? ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని నిర్వాహకులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోళ్ళు చేసి రైస్ మిల్లర్లకు తరలించాలని, కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. వారి వెంట తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖల, ఐకెపి అధికారులు తదితరులు ఉన్నారు.

# క్రీడ కారులకు నా వంతు సాకారం అందిస్తాను.

## క్రీడల తో పాటే చదువులో రానించాలి:

## జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేష్ ధోత్రే




**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 20 :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో క్రీడాకారులకు కలెక్టర్ వెంకటేష్ దోత్రే అభినందించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆర్ రమాదేవి మాజీ ఎంపిపి శ్రీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ గత రెండు రోజుల నుండి అంగరంగ వైభోగంగా జరిగిన ఆశ్రమ పాఠశాల ల క్రీడా సంబరాలు ఈ రోజు ముగిసాయి.. అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, టెన్నికాయిట్, చేస్, క్యారమ్, లో గెలుపొందిన క్రీడాకారులు మెడల్స్ మరియు ట్రోపి అందజేశారు.. ఎక్కువ పథకాలు ఆసిఫాబాద్ డివిజన్ క్రీడాకారులు సాధించి ఓవరాల్ చాంపియన్లుగా నిలిచారు.. జోనల్ క్రీడా పోటీలో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు అవార్డు (మరియు) మెడల్ కప్స్ అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ సి ఎం కె బి ఆసీఫాబాద్ పుర్కా ఉద్ధవ్.మంచిర్యాల్ ఏ సి ఏం ఓ లక్ష్మణ్ .క్రీడా అధికారి ఆసీఫాబాద్ (మరియు) మంచిర్యాల్ బండ జీవరత్నం. క్రీడా పాఠశాల కోచేస్ విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
21 నవంబర్ 2025


# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ సమీక్ష

## కేంద్రాల్లో నిర్వహణ-సౌకర్యాలపై ఆరా



**నేటి సాక్షి - మల్లాపూర్ ( మహేష్ పెంబి ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బీ.సత్యప్రసాద్ గురువారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్, రాఘవపేట్, ఓబులాపూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వరుసగా సందర్శించారు. ప్రతి కేంద్రంలో కొనుగోలు విధానం, సౌకర్యాలు, ధాన్యం వాహనాల రాకపోకలను నిశితంగా పరిశీలించారు. ట్రక్‌షీట్లలో నమోదైన వివరాలు, గత సీజన్‌తో పోల్చిన రికార్డులు చూసి ధాన్యం ప్రవాహంపై సమగ్రంగా అవగాహన పొందారు. రైతులతో నేరుగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు.

## పారదర్శక కొనుగోలే లక్ష్యం.!

ధాన్యం బరువు కొలతలు, తేమ శాతం పరీక్షలు, సంచుల సీలింగ్, రసీదుల జారీ వంటి అంశాల్లో ఎలాంటి లోపం చోటుచేసుకోకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా టోకెన్ వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉందో, ఇప్పటివరకు కేంద్రాలకు చేరిన మొత్తం ధాన్యం వివరాలపై కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, రద్దీ తగ్గించే చర్యలు వంటి సౌకర్యాలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



## రైస్ మిల్లులకు రవాణా వేగవంతం చేయాలి

కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపులో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని, రవాణా కోసం సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రవాణా షార్టేజ్ లేకుండా పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు సజావుగా నడవాలంటే అధికారులు, సెంటర్ ఇంచార్జిలు సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీసీవో మనోజ్‌కుమార్, ఎంఆర్ఓ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మనిర్భర్ పథక లక్ష్యసాధనకు కృషి చేయాలి

- జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆదేశాలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ పథకం జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పథకం అమలును వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ అధికారులకు సూచించారు. కోరుట్ల, మెట్పల్లి, జగిత్యాల అర్బన్ ప్రాంతాల్లోని వీధి వ్యాపారులు తమ వ్యాపార అభివృద్ధికి కావలసిన ఆర్థిక సహాయం సులభంగా పొందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.



## వెండింగ్ జోన్ల పునర్విభజనపై దృష్టి

వీధి వ్యాపారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, పట్టణాల్లో వారి వ్యాపారాలకు అనుగుణంగా వెండింగ్ జోన్లను పునర్నిర్వచించాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. పోలీసు శాఖ, టౌన్ ప్లానింగ్ విభాగం సహకారంతో ప్రతి మున్సిపాలిటీ సరైన వెండింగ్ ప్రాంతాలను గుర్తించి అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు.

## రుణమంజూరులో జాప్యం వద్దని బ్యాంకులకు సూచన

ఆత్మనిర్భర్ పథకం క్రింద అర్హులైన వీధి వ్యాపారులకు రుణాల మంజూరులో ఆలస్యం చేయొద్దని జిల్లాలోని బ్రాంచ్ మేనేజర్లకు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్‌కుమార్ సూచనలు ఇచ్చారు. టార్గెట్లను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. మెప్మా సిబ్బంది కూడా గ్రామీణ-పట్టణ స్థాయిల్లో సర్వే, దరఖాస్తుల నమోదు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఎస్పి వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్లు రవీందర్, మోహన్, శ్రీనివాసరావు, మనోహర్, కోరుట్ల-మెట్ పల్లి-జగిత్యాల అర్బన్ ఎంపీడీవోలు రామకృష్ణ, సురేష్, విజయలక్ష్మి, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ శశిధర్, యూనియన్ బ్యాంక్ ప్రతినిధి ధీరజ్, మెప్మా డిఎంసీ సునీత, టీఎంసీలు రజిత, శ్రీరామ్, శివకుమార్, సి.ఓలు రాధ, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పఠనపు అలవాటు పెంపు అవసరం



- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజగౌడ్
- జిల్లా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా గ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం గురువారం జరిగింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి బి.రాజగౌడ్ జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ రాము, గ్రంథాలయ అధికారులు, పుర ప్రముఖులు హాజరయ్యారు.

## పోటీలకు బహుమతులు

గత వారం రోజులుగా వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, పఠన-ప్రతిభ వంటి పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రంథాలయాలపై ఆసక్తి పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు.



## పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం

విద్యార్థులకు ఆచరణలో పఠనపు అలవాటు ఎంతో ముఖ్యం అని అదనపు కలెక్టర్ రాజగౌడ్ సమావేశంలో స్పష్టం చేశారు. ప్రతిరోజూ కనీసం కొంత సమయం గ్రంథాలయంలో గడిపి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు కూడా విద్యార్థులను గ్రంథాలయ వినియోగం వైపు ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 20 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని కులం పేరుతో దూషించిన కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష మరియు 2500 రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సీ ఎస్టీ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఆదిలాబాద్, కుమార్ వివేక్ తీర్పు విలువరించినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. కాగజ్‌నగర్ రూరల్ మండలం బట్టుపల్లి గ్రామంలో 01/03/2020 తేదీన జరిగిన ఘటనలో, కుటుంబ వేడుక జరుగుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన బొమ్మెల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి అక్కడికి వచ్చి బాధితుణ్ణి కులం పేరుతో దూషించాడు. బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్.ఐ రాజ్‌కుమార్ కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణను డీఎస్పీ బి. లక్ష్మీనారాయణ స్వామి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ ఈశ్వర్ సింగ్ సాక్షులను హాజరు పరిచారు. తదుపరి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.రమణా రెడ్డి సాక్షులను విచారించి నేరాన్ని ధృవీకరించారు.విచారణలో నేరం రుజువుకావడంతో ఎస్సీ అండ్ ఎస్టీ ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్, నిందితుడు బొమ్మెల్లి శ్రీనివాస్‌కు ఆరు నెలల జైలు శిక్ష మరియు ₹2,500 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.బాధితునికి న్యాయం జరిగేలా కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ అధికారులు, కోర్టు లైజనింగ్ అధికారులను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినందించారు. ఇటువంటి సంఘటనల్లో బాధితులు ఎలాంటి భయం లేకుండా వెంటనే ఫిర్యాదు చేయాలి.అని వారు.పేర్కొన్నారు.

# రైతుల మొక్కజొన్న కొనుగోలు జాప్యంపై విద్యాసాగర్‌రావు ఆగ్రహం

## మల్లాపూర్ మార్కెట్‌యార్డులో పరిస్థితులు పరిశీలన





**నేటి సాక్షి - మల్లాపూర్ ( మహేష్ పెంబి ) :** మల్లాపూర్ మండలంలోని మార్కెట్‌యార్డును జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం సందర్శించారు. సుమారు 40 రోజులుగా మొక్కజొన్న కొనుగోలులో జాప్యం జరుగుతోందని రైతులు వాపోయారు. రైతుల సమస్యలను వివరంగా విని, వెంటనే అధికారులతో సంప్రదించి పరిష్కార మార్గాలను సూచించారు.

## మార్క్‌ఫెడ్‌ను అప్రమత్తం చేసిన నేత

వారం రోజులుగా మ్యాచర్ యార్డుకు రాకపోవడం కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న విద్యాసాగర్‌రావు, డీఎం మార్క్‌ఫెడ్ అధికారులను ఫోన్‌లోనే ఆదేశించారు. కొనుగోలు వేగవంతం చేయడం, తరలింపులో ఆలస్యం లేకుండా చూడాలని సూచించారు. బస్తాలు, గనులు, సిబ్బంది వంటి అవసరమైన సౌకర్యాలను వెంటనే పెంచాలని అధికారులు తెలిపినట్లు సమాచారం.

## రైతులపట్ల నిబద్ధతను నిలబెట్టాలని సూచన

రైతులు ఉదయం యార్డుకు వచ్చిన వెంటనే ధాన్యం నమోదు, స్లిప్పింగ్, బరువు తూకం వంటి అంశాలు పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పని చేయడం తమ ప్రాధాన్యమని, రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని విద్యాసాగర్‌రావు హామీ ఇచ్చారు.